teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 300 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 12 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## సమ్మక్క సారలమ్మకు గవర్నర్ నిలువెత్తు బంగారం

### కొండపర్తి గ్రామాన్ని దత్తత తీసుకున్న గవర్నర్

### మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం



02

## రాజలింగం హత్యపై సీబీఐ విచారణకై డీజీపీకి వినతి



### డీజీపీని కలిసిన రాజలింగం భార్య సరళ



తెలంగాణ బ్యూరో, మార్చి 11 (తీన్మార్ న్యూస్): తీవ్ర సంచలనం సృష్టించిన భూపాలపల్లికి చెందిన సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి (52) హత్య రాజకీయ దుమారం రేపుతోంది. ఈ హత్య వెనుక బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్ కుటుంబం హస్తం ఉందంటూ

మిగతా 2 లో



## కెసిఆర్ జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదు

### కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీకి ఫిర్యాదు



# తప్పుల తడక

## ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నాపత్రాల్లో తప్పులు

### మ్యాథ్స్, బోటని, పొలిటికల్ సైన్స్ పేపర్స్‌లో గుర్తింపు

### పదాలను మార్చి చదివేలా ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ

హైదరాబాద్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ప్రశ్నాపత్రాల్లో పదాల తప్పులు దొర్లాయి. బోటనీ, మ్యాథ్స్ పేపర్‌లలో చిన్నచిన్న తప్పులు జరిగినట్టుగా గుర్తించారు. తెలుగు మీడియం బోటనీ 13వ ప్రశ్నలో తప్పుగా వచ్చింది. తెలుగు మీడియం మ్యాథ్స్‌లో 20వ ప్రశ్నలో తప్పు రాగా ఇంగ్లీష్ మీడియం బోటనీ పేపర్‌లో 5వ ప్రశ్న, పొలిటికల్ సైన్స్ తెలుగు మీడియం 20వ ప్రశ్న తప్పుగా వచ్చింది. ఇంటర్ బోర్డు ఆదేశాలతో తప్పులు సరి చేసి విద్యార్థులకు

మిగతా 2 లో





## యూట్యూబర్ అన్వేశ్‌తో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీడియో కాల్

బెట్టింగ్ యాప్స్‌పై ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ

తన తండ్రి కూడా బెట్టింగ్ బాధితుడేనన్న అన్వేశ్

బెట్టింగ్స్‌కి వ్యతిరేకంగా అన్వేశ్ కృషిని అభినందించిన సజ్జనార్

02



## కేంద్రమంత్రులను కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల గురించి చర్చ



## బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్

కాంగ్రెస్ పార్టీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

## మార్చి 15 నుంచి పాఠశాలల్లో ఒంటి పూట బడులు

### ఉ. 8 నుంచి మధ్యాహ్నం 12: 30 వరకు నిర్వహణ

### లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23గా సర్కార్ స్పష్టం



02




## గ్రూప్ -2 పరీక్ష ఫలితాలు విడుదల

జనరల్ ర్యాంకు జాబితా ప్రకటించనున్న టీజీపీఎస్సీ

తెలంగాణ బ్యూరో, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2 పరీక్ష ఫలితాలు విడుదల చేసింది. గతేడాది డిసెంబరులో జరిగిన రాతపరీక్షల మార్కులను టీజీపీఎస్సీ వెల్లడించింది. అభ్యర్థులకు

మిగతా 2 లో

## రైతుల ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

### పసుపు రైతుల ఆందోళనపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): పసుపు రైతుల ఆందోళనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. పసుపు రైతుల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? అంటూ ప్రశ్నించారు. గిట్టుబాటు ధర రాక పసుపు రైతులు అల్లాడుతుంటే

మిగతా 2 లో



## ఎంపీ రఘునందన్ రావుకు హైకోర్టులో ఊరట

### కేసు కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘనలో నమోదైన కేసులో మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు

## అరగంట ముందే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశాలు

### ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కెసిఆర్ సమావేశం



హైదరాబాద్, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో నిర్వహించిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు కేసీఆర్. అరగంట ముందే అసెంబ్లీకి రావాలని ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు కేసీఆర్. 9 గంటల 30నిమిషాలకే అసెంబ్లీలో ఉండాలని ప్రతిరోజూ తప్పకుండా అసెంబ్లీకి

మిగతా 2 లో

## త్వరలో రూ.100, 200 కొత్త కరెన్సీ నోట్లు విడుదల

ఈ మేరకు ప్రకటించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మహాత్మ గాంధీ సిరీస్ తోనే కొత్త నోట్లు ఉంటాయని వెల్లడి





## రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు

నిరుద్యోగుల కోసం కొత్త స్కీం

అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల కోసం కొత్త స్కీంను అమలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. 5 లక్షల

మిగతా 2 లో

# తప్పుల తడక




మొదటి పేజీ తరువాయి

సమాచారం అందించారు అధికారులు. కాగా మ్యాథ్స్, బోటని, పొలిటికల్ సైన్స్ పేపర్స్‌లో తప్పులు గుర్తించగా.. పదాలను మార్చి చదివేలా పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్‌లకు ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు ఇన్విజిలేటర్ల సహాయంతో మార్పు చేసి పదాలను అధికారులు వివరించారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమయ్యాయి. 25 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. మొదటి, రెండో సంవత్సరం కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 4 లక్షల 88 వేల 448 మంది కాగా రెండో సంవత్సరం విద్యార్థులు 5 లక్షల 8 వేల 523 మంది ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసింది. కాగా, పరీక్ష కేంద్రాల వద్ద 500 మీటర్ల పరిధిలో సెక్షన్ 163 అమలు చేస్తున్నారు. ప్రతి ఎగ్జామ్ సెంటర్లలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌కి అనుసంధానం చేశారు.

## ఏప్రిల్ లో గద్దర్ సినీ అవార్డుల కార్యక్రమం

### ప్రకటించిన తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్



తెలంగాణ బ్యూరో, మార్చ్ 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ చలనచిత్రాలకు ఇవ్వనున్న గద్దర్ సినీ అవార్డుల కార్యక్రమం ఏప్రిల్ లో జరగనున్నట్టు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ అవార్డులకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఇచ్చిన మాట ప్రకారం గద్దర్ అవార్డులకు గాను జీ.ఓ ఎం.ఎస్ నెంబర్ 25 జీ.ఓ. (ఐ అండ్ పీఆర్) మంగళవారం విడుదల చేసింది. తెలంగాణ సినిమా రంగానికి విశేష సేవలనందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని, ఇప్పటికే ప్రముఖ నటులు ఎం. ప్రభాకర్ రెడ్డి పేరుపై ఉన్న ప్రజాదరణ పొందిన చలన చిత్రానికి అవార్డును కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2014 నుండి 2023 వరకు అప్పటి తెలంగాణా ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను జారీ చేయక పోవడంతో, ఆ సంవత్సరాలకు కూడా ఒక్కో సంవత్సరానికి ఒక ఉత్తమ చలన చిత్రానికి అవార్డు నివ్వాలని నిర్ణయించారు. ఫీచర్ ఫిలిం కాటగిరిలో మొట్టమొదటి సారిగా ఉర్దూ భాషా చిత్రాలకు కూడా అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గద్దర్ చలన చిత్ర అవార్డులకు సంబందించిన దరఖాస్తులు ఏ.సి గార్డ్స్ లోని తెలంగాణా చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ కార్యాలయంలో తేదీ.13 .3 .2025 నుండి అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ గద్దర్ అవార్డులను ఈ క్రింది కాటగిరీలలో ఇవ్వడం జరుగుతుందని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

## గ్రూప్ -2 పరీక్ష ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి

మార్కులతో కూడిన జనరల్ ర్యాంకు జాబితాను ప్రకటించనుంది. అభ్యర్థులు తమ ఫలితాలను https://www.tspsc.gov.in వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు.తుది కీ, మాస్టర్ క్వశ్చన్‌పేపర్లతో పాటు ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ కోసం అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచింది.వీటికి సంబంధించి ఏ సమస్య ఉన్నా హెల్ప్ లైన్ నంబర్ 040-22445566 నంబర్‌కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ లో గ్రూప్-2 పరీక్ష నాలుగు సెషన్లలో జరిగింది. డిసెంబర్ 15 ఉదయం మధ్యాహ్నం పేపర్ 1, 2 డిసెంబర్ 16 ఉదయం, మధ్యాహ్నం పేపర్ 3, 4 పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 1368 కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. నాలుగు పేపర్ల ప్రాథమిక సమాధాన కీ, మాస్టర్ ప్రశ్నాపత్రాలను జనవరిలో అభ్యర్థి లాగిన్ ద్వారా విడుదల చేశారు.

## త్వరలో రూ.100, 200 కొత్త కరెన్సీ నోట్ల విడుదల

న్యూ ఢిల్లీ, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ఆర్బీఐ నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.100, రూ.200 కరెన్సీ నోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం ప్రకటించింది. మహాత్మ గాంధీ సిరీస్ తోనే కొత్త నోట్లు ఉంటాయని ఆర్బీఐ పేర్కొంది. కొత్త నోట్లు అందుబాటులోకి వచ్చినా పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని రిజర్వ్ బ్యాంక్ ప్రకటించింది. శక్తికాంత దాస్ పదవీ విరమణ చేసిన అనంతరం సంజయ్ మల్హోత్రా ఆర్బీఐ గవర్నర్ బాధ్యతలు స్వీకరించారు.
అంతకు ముందు శక్తికాంత దాస్ పదవీ కాలం పొడిగించబడింది. అనంతరం సంజయ్ మల్హోత్రా 26వ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించారు. సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన 3 సంవత్సరాల కాలానికి నియమితులయ్యారు. గతంలో రిజర్వ్ బ్యాంక్ కొత్త రూ.500 నోట్లను జారీ చేసింది. పాత రూ.1000 నోటను నిలిపివేసిన సంగతి తెలిసిందే.
త్వరలో రూ.50 నోట్ల కూడా కొత్త రూ.50 నోటును విడుదల చేస్తున్నట్లు ఆర్బీఐ గతంలో ప్రకటించింది. ఈ కొత్త నోట్లపై గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం కూడా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ చెబుతోంది. కొత్త సిరీస్ లోని మహాత్మ గాంధీ చిత్రం కూడా ఈ నోట్లపై ముద్రించబడుతుంది. ఈ నోటుపై కొత్త భద్రతా లక్షణాలను ఏర్పాటు చేస్తారు. తద్వారా నోటును కాపీ చేయడం కష్టమవుతుంది. దేశంలో పెరుగుతున్న నకిలీ నోట్ల వ్యాప్తిని ఆపవచ్చు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు

మొదటి పేజీ తరువాయి



మంది కోసం రూ.6 వేల కోట్లతో పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు భట్టి. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ కోసం ఈ కొత్త స్కీం ను తీసుకొస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మార్చి 15 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. నిరుద్యోగుల అర్హతను బట్టి 3 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. తెలంగాణలో విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఇప్పటికే జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ నుకూడా ప్రోత్సహించేందుకే ఈ కొత్త స్కీం తీసుకొస్తున్నట్లు తెలిపారు. రూ.540 కోట్లతో ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణాలు పూర్తి చేస్తామని, అందులో భాగంగా మొదట 15.5 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు భట్టి. తమ ప్రభుత్వం కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగులకు, యువతకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తోందని, గత ప్రభుత్వం కార్పోరేషన్లను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.

## బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్



హైదరాబాద్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆ విషయంలో ఒకదానిని మించి మరొకటి పోటీ పడుతున్నాయని కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు జాత్యహంకారాన్ని ప్రోత్సహించడం, మతం పేరుతో విభజన చేయడం బుజ్జగింపు రాజకీయాలు చేయడం లో గుర్తింపు పొందాయని బీజేపీ చేసిన ట్వీట్ కు స్పందించిన కేంద్రమంత్రి. కాంగ్రెస్ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన కుల, బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయాయి అని విమర్శలు చేశారు. అలాగే కర్ణాటకలో ప్రవేశపెట్టిన మోడర్న్ ముస్లిం లీగ్ బడ్జెట అయినా, తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రంజాన్ రాయితీలు, ప్రత్యేకంగా ఒక నిర్దిష్ట సమాజానికి ప్రకటించిన ఉచితాలు అయినా, ఆయా వర్గాలకు అనుకూలంగా ప్రవర్తించడంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఒకదానిని మించి మరొకటి పోటీ పడుతున్నట్లు అర్థమవుతోంది అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే హిందూ పండుగలకు మాత్రం ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ఆంక్షలు విధిస్తున్నాయి అని బీజేపీ నేత రాసుకొచ్చారు. కాగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై విమర్శలు చేస్తూ సంచలన వీడియోను ట్విట్టర్ లో పోస్ట్ చేసింది.

## మార్చి 15 నుంచి పాఠశాలల్లో ఒంటి పూట బడులు



హైదరాబాద్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ఎండలు మండుతున్నాయి. రాబోయే రోజుల్లో మరింతగా ఎండలు పెరగనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 2025, మార్చి 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశించింది సర్కార్. టైమింగ్స్ కూడా ప్రకటించింది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని స్పష్టం చేసింది ప్రభుత్వం. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా తెలంగాణలో వెండల తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో హాఫ్ డే స్కూల్స్ ను మార్చి 15 నుంచి నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. మార్చి 15 నుంచి సర్కారు స్కూళ్లతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. అయితే, టెన్త్ పబ్లిక్ పరీక్షలు కొనసాగే బడుల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని సూచించారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి.

## రైతుల ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం ఏం చేస్తోందంటూ నిలదీశారు. మాటలు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ముందుకు రావడం లేదు. క్వింటాలు పసుపుకు 15 వేల ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు పసుపునకు కనీసం 9 వేలు రాని పరిస్థితి ఉంది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని కవిత ధ్వజమెత్తారు. ఇది రైతులను నయవంచన చేయడమే, మోసం చేయడమే. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15 వేల మద్దతు ధర చెల్లిస్తూ పసుపు పంటను కొనుగోలు చేయాలి. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం రైతులను పరామర్శించడం లేదు. పసుపు బోర్డుకు చట్టబద్ధత లేకపోవడంతో రైతులకు ప్రయోజనాలు కలగడం లేదు. పసుపుకు ధరలు పెంచుతామని, మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంభోత్సవంలో బండి సంజయ్ చెప్పారు. కానీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి పసుపు రైతులను ఆదుకోవాలి అని కవిత డిమాండ చేశారు.

## సమ్మక్క సారలమ్మకు గవర్నర్ నిలువెత్తు బంగారం



ములుగు, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పర్యటనకు మంగళవారం వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తాడువాయి మండలం మేడారం సమ్మక్క - సారలమ్మకు మొక్కులు, నిలువెత్తు బంగారం సమర్పించారు. మంత్రి సీతక్క, రాష్ట్ర గవర్నర్ కు సమ్మక్క సారలమ్మల చరిత్రను గురించి వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గవర్నర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర, ఏటూరు నాగారం ఐటీడిఏ పీఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్ పాల్గొన్నారు.

## యూట్యూబర్ అన్వేశ్‌తో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీడియో కాల్

తెలంగాణ బ్యూరో, మార్చ్ (తీన్మార్ న్యూస్ ): ప్రముఖ యూట్యూబర్ ప్రపంచ యాత్రికుడు అన్వేశ్‌తో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వీడియో కాల్‌లో మాట్లాడారు. బెట్టింగ్ యాప్స్‌పై ఇరువురి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. తన తండ్రి కూడా బెట్టింగ్ బాధితుడేనన్న అన్వేశ్ సజ్జనార్‌కు తెలిపారు. బెట్టింగ్ యాప్స్‌కు వ్యతిరేకంగా అన్వేశ్ చేస్తున్న కృషిని సజ్జనార్ అభినందించారు. బెట్టింగ్ యాప్స్ పై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని, ప్రజలు బెట్టింగ్ యాప్స్ బారిన పడకుండా, ప్రజా రవాణా పెరిగేలా ప్రచారం కల్పించాలని సజ్జనార్ కోరారు. మన తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రపంచ యాత్రికుడు అన్వేశ్‌తో నేను బెట్టింగ్ యాప్స్ నియంత్రణ, వాటిని ప్రచారం చేసే సోషల్ మీడియా ప్రముఖుల ప్రభావం గురించి మాట్లాడాను' అని ఎక్స్ వేదికగా సజ్జనార్ పేర్కొన్నారు. వీటి నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఆర్టీసీ గురించి పేర్కొంటూ ఆర్టీసీ బస్సులు గొప్ప విశ్వవిద్యాలయాలని, అందరినీ క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసే భిన్న సంస్కృతులకు నిలయాలు అని తెలిపారు. అనుభవజ్ఞులైన ఆర్టీసీ డ్రైవర్లు నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తున్నారని, కండక్టర్లు ప్రతి 12 కిలోమీటర్లు నడుస్తూ టికెట్లు జారీ చేస్తున్నారని ట్వీట్ చేశారు.

## కేంద్రమంత్రులను కలిసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిశారు. మంగళవారం మధ్యాహ్నం కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడి తో కోమటిరెడ్డి భేటీ అయ్యి, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాల గురించి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాలని గడ్కరీని కోరగా రెండు నెలల్లో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారన్నారు. ఆర్ఆర్ఆర్ కు 95 శాతం భూసేకరణ పూర్తైందని, రూ.1000 కోట్లతో 12 ఆర్వోబీలు మంజూరు అయ్యాయని తెలిపారు. కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపాక, నిర్వాసితులకు పరిహారం ఇస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్- విజయవాడ ఆరు లైన్ల రహదారికి టెండర్లు పిలవాలని కోరామని, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ ను వేగవంతం చేయాలని విన్నవించినట్టు వెల్లడించారు. హైదరాబాద్ - మచిలీపట్నం జాతీయ రహదారి ఆలస్యం అవుతున్న కారణంగా గుడి మల్కాపూర్ నుంచి విజయవాడ ఒక కారిడార్ ను, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో కారిడార్ ను నిర్మించాలని తెలిపామన్నారు. అదే విధంగా సోమశిల కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు మంత్రి కోమటిరెడ్డి మీడియాకు వెల్లడించారు.

## రాజలింగం హత్యపై సీబీఐ విచారణకై డీజీపీకి వినతి

మొదటి పేజీ తరువాయి

మృతుడి భార్య సరళ ఆరోపించడంతో ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. రాజలింగమూర్తి గతంలో పలు భూ వివాదాలు, ప్రజా సమస్యలపై కోర్టుల్లో కేసులు వేయడం, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ఏడో బ్లాకు కుంగుబాటుపై అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ప్రాజెక్టు ఇంజనీర్లపైన కోర్టులో పిటిషన్ దాఖలు వేయడం కూడా ఆరోపణలకు కారణమైంది. తాజాగా రాజ లింగమూర్తి భార్య మరో అడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర డీజీపీని రాజలింగమూర్తి భార్య సరళ కలిశారు. తన భర్త రాజలింగమూర్తి హత్యపై సీబీఐ విచారణ కోరుతూ డీజీపీకి వినతి పత్రం సమర్పించారు. తన భర్త హత్య వెనుక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ నేత హరిబాబు ఉన్నారని ఆరోపించారు. అనుమానితులపై కేసు పెట్టకుండా భూపాలపల్లి డీఎస్పీ తప్పుదోవ పట్టించారని లేఖలో పేర్కొన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై కేసు వేసినందుకు అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి బెదిరించాడని పేర్కొన్నారు. ఎవరితోనో పిటిషన్ రాయించి తన సంతకం తీసుకున్నారని సరళ తెలిపారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిక్వెస్ట్ చేశారు. తన భర్త రాజలింగమూర్తి హత్య కేసును సీబీసీఐడీ లేదా సీబీఐలకు అప్పజెప్పాలని కోరారు.

## కెసిఆర్ జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదు

హైదరాబాద్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంపీ రఘునందన్ రావుకు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం మంగళవారం కేసు కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2021లో నాగార్జున సాగర్ ఉప ఎన్నిక సందర్భంగా మోడల్ కోడ్ అమలులో ఉండగా అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహించారని నాగార్జున సాగర్ లో కేసు నమోదు చేశారు. ఉట్లపల్లి, పులిచెర్ల గ్రామాల్లో అనుమతి లేకుండా ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారని ఎంపీడీవో దుబ్బ సత్యం ఫిర్యాదు మేరకు రఘునందన్ రావు పై కేసు నమోదైంది.

## అరగంట ముందే అసంబ్లీకి రావాలని కెసిఆర్ ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి



రావాలని అన్నారు కేసీఆర్. ఎల్పీలో సమావేశం పెట్టుకొని అసెంబ్లీలోకి వెళ్లాలని అన్నారు కేసీఆర్. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడే అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని అన్నారు కేసీఆర్. తెలంగాణ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ అవినీతి పై, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలని అన్నారు. బీఆర్ఎస్ మీద ప్రభుత్వం చేస్తున్న తప్పుడు నిందలను తిప్పి కొట్టాలని అన్నారు కేసీఆర్. రాష్ట్రంలో నెలకొన్న పలు సమస్యలు ఎండిన పంటలు, అందని కరెంటు, అందని సాగునీరు, కాలిపోతున్న మోటర్లు తదితర రైతాంగ సమస్యలపై, మంచినీటి కొరత పై అసెంబ్లీలో మండలిలో పోరాడాలని అన్నారు కేసీఆర్. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలని రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలని అన్నారు కేసీఆర్.ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగు, పీఆర్సీ అమలు పై అసెంబ్లీ, మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలని గొర్రెల పెంపకం, చేపల పంపిణీ సమగ్ర అమలుపై అసెంబ్లీ, మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు కేసీఆర్.

# అడుగంటిన భూగర్భ జలాలు, ఎండుతున్న వరి పంటలు

**చుట్టూ ప్రాజెక్టులు రిజర్వాయర్లు నెర్రెలు వారుతున్న పంట భూములు కన్నీరు పెడుతున్న భూతల్లి.**

**ప్రభుత్వల నిర్లక్ష్యానికి అన్నదాతకు శాపంగా.**

**బూడిదపాలవుతున్న రైతుల రెకల కష్టం.**


**పొట్ట దశలో ఉన్న వరి పొలాలు పశువులకు మేతగా మారుతున్న పైర్లు.**

**కాల్వల్లో నీళ్లు లేక నోళ్లు తెరిచే.**

**ఎండిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘాలు డిమాండ్.**

దేవరకద్ర ప్రతినిధి,మర్చి11(తీన్మార్ న్యూస్) : తొలి ఎండల తాకిడికే భూతల్లి నెర్రెలు వారుతోంది. చేతికస్తుందనుకున్న పంట పశువుల పాలవుతోంది.గత వానాకాలంలో ఆశించినంతగా వర్షాలు కురవలేదు.బోర్లపైనే ఆధారపడిన అన్నదాతలు,కోటి ఆశలతో వరి నాట్లు వేశారు.కానీ, ప్రస్తుతం బోర్లు అడుగంటడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండల పరిధిలో తీర్మాలయాపల్లి గ్రామానికి చెందిన భూపని శ్రీనివాసులు తనకున్న రెండు ఎకరాల పొలంలో వరి సాగు చేయగా పంటకు సాగు నీరు అందక పొలాలు ఎండి నెర్రెలువారుతున్నాయి.ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో భూగర్భజలాలు





రోజురోజుకూ అడుగంటి పోతున్నాయి.వరి పంటలకు సరిపడా నీరు అందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతున్నది.బోర్లు,బావుల్లోనూ నీరు వట్టిపోయింది.దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్లు లేకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

**సాగునీరిస్తే పంటలు ఎండకపోయేవి.**

ప్రజాప్రతినిధులు అధికారులు ఎనుకుంటా రిజర్వాయర్ ఆయకట్టు రైతుల సాగునీటిపై దృష్టి పెట్టి ఉంటే పంటలు ఎండకపోయేవి.రైతులు ఇంత నష్టపోయేవారు కాదు.పంటలు ఎండిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని జిల్లా రైతు సంఘాలు డిమాండ్.

## ఆత్మకూర్ ఎస్సీ రిజర్వేషన్ సాధన నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా బోరెల్లి రాము**



ఆత్మకూర్ మార్చ్ 11 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ రిజర్వేషన్ కార్యచరణ నూతన కార్యాచరణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా బోరెల్లి రామును దళిత సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానించి ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కమిటీ గౌరవ అధ్యక్షులు పాపారాయుడు, ఏ కురుమూర్తి, ఏ బాలమన్యం, అజ్జపాగ లక్ష్మణ్, గాలి పంపు శ్రీను, అమాలి వెంకటన్న, దండు శ్రీను, కట్టెలమండి రాజు, టి జానకి రాములు, పండ్ల బుచ్చన్న, పట్నం కురుమూర్తి, గణపురం శ్రీను, పెద్ద ఉషన్, బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు ఈర్లదిన్నె శ్రీను, కోశాధికారి హమాలి అంజి, జాయింట్ సెక్రెటరీ టి చెన్నయ్య, ప్రచార కార్యదర్శి ఏ అశోక్, ప్రధాన కార్యదర్శి బి సిద్దు, కమిటీ సభ్యులు కృష్ణ కుమార్ ఎనుమల కిషోర్, అనిల్, పెద్ద పరమేష్, దండు రామకృష్ణ, చిన్న%అ% పరమేష్, శివకుమార్, పి వేణు, కొండన్న, అమాలి కొండన్న, సిద్దు, కావలి రవికుమార్, వేద ప్రకాష్, మహేష్, మేస్త్రి కురుమన్న, ఇట్టి కార్యక్రమంలో దళిత నాయకులు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మురంగా ఎల్ఆర్ ఎస్, క్రమబద్ధీకరణ ప్రక్రియ

**25 శాతం సబ్సిడీ వినియోగించుకుని లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ పథకం 25 శాతం సబ్సిడీ, జిల్లాలో వేగంగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు వెంటనే వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మంగళవారం తెలిపారు. జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ పరిధిలలో ఎల్ ఆర్ ఎస్, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, నోముల రవీందర్, అందజేశారు. తొర్రూరు, డోర్నకల్, గ్రామపంచాయతీ పరిధి లలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రోసిడింగ్ కాపీలను పొందుతున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీవిభి పాఠశాల ను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, అన్ని వసతి గృహాలలో క్రమం తప్పకుండా మెనూ ప్రకారం డైట్ను అందించాలని, సూచించారు, ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం అందించి ఈ యొక్క పథకం వినియోగించుకోవడానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు.

## టిబి అంతం మన పంతం

**టీబి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్**






మహబూబాబాద్ జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం, టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లీల అధ్యక్షత వహించగా జిల్లా టీ.బి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతు ముఖ్యంగా క్షయ వ్యాధి గాలి తుంపర్ల ద్వారా టీబి సంక్రమించిన వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సంక్రమిస్తుందని, రెండు వారాలకు మించిన దగ్గు, సాయంత్రం పూట పెరిగే జ్వరము, ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఇంకా కచ్చితత్వం కోసం జిల్లాలోని టీ హబ్ లో గల సిబినాట్ ద్వారా తెలుసుకోవచ్చుని, నర్సింగ్ విద్యార్థినులు తమ తమ ప్రాంతాలకు కానీ వారి యొక్క క్షేత్ర స్థాయి పోస్టింగ్ లలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆరు నెలలు మందులు వాడినచో ఇది పూర్తిగా నయమవునని, క్షయ వ్యాధి ఉన్నవారికి ప్రభుత్వము నెలకు వెయ్యి రూపాయలు పౌష్టికాహారం కోసం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ విషయం గురించి ప్రజలు అపోహలకు పోకుండా పూర్తి చికిత్స తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ట్యూటర్స్ రమాదేవి, శిరీష చంద్రిక శృతి హారిన, రోహిణి, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, టిబి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా చేస్తున్న నిందుతుల అరెస్ట్

**గంజాయి రవాణా కేసులో 5గురు నిందితుల అరెస్ట్, ఇద్దరు పరారి**

**లక్ష విలువ గల 9 కేజీ ల 860 గ్రాముల గంజాయి, 5 సెల్ ఫోన్లు స్వాధీనం**

**కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహా**

**గంజాయి సరఫరా, వినియోగం పై సమాచారాన్ని ఇవ్వాలి**



సూర్యాపేట, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని తక్కువకు తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్ లు చేసి పాకెట్లను హైదరాబాద్ లో గంజాయి అలవాటు ఉన్న వారికీ అమ్ముతున్న నిందుతులను ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేసారు.జిల్లా ఎస్పీ నర్సింహా పోలీసు కార్యలయం నందు అధనపు ఎస్పీ నాగేశ్వరావు, కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ రాము తో కలిసి మంగళవారం మీడియా సమావేశం నంధు కేసు వివరాలు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రా కృష్ణ జిల్లాకు చెందిన ఏ 1 నింధితుడు మల్లెడ వెంకట వంశీ మరియు ఏ 2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు ఆంధ్ర, ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని తక్కువకు తీసుకువచ్చి చిన్న చిన్న పాకెట్ లు చేసి ఈ పాకెట్లను హైదరాబాద్ లో గంజాయి అలవాటు ఉన్న వారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిశ్చయించుకుని ఎన్టీఆర్ కృష్ణ జిల్లా పెనమూరు మండలానికి చెందిన ఏ 3 నింధితుడు చౌరగుడి తేజ తో కలిసి విజయవాడ నుండి హైదరాబాద్ కు బస్ లో వెళ్తూ మార్గ మద్యలో అనగా కోదాడ శివారులోని ఉన్న దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద బస్ దిగి రోడ్ ప్రకన ఉన్న మామిడి తోట లోకి సంపత్, హేమన్ నర్సింహా సాయి, కృష్ణ చైతన్య, భాస్కర్ లతో కలిసి వెళ్ళి వారికి గంజాయి త్రాగడానికి ఇస్తుండగా నమ్మదగిన సమాచారం పై తేది 10-03-2025 రోజున మద్యాహ్నం 1 గంట సమయంలో కోదాడ టౌన్ ఎస్ఐ సైదులు వారిని పట్టుకున్నారు. ఇట్టి కేసులో ఏ 1 మల్లెడ వెంకట వంశీ మరియు ఏ 2 గోకులముడి ఆనంద్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నారు అని ఎస్పీ తెలిపినారు. పరారీలో ఉన్న ఇద్దరు నింధితులను పట్టుకోవడానికి పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేశామని ఎస్పీ అన్నారు. గంజాయి విలువ 1,00,000/- మరియు ఐదు సెల్ ఫోన్ల విలువ సుమారు 60,000/- మొత్తం విలువ 1,60,000/- రూపాయలు ఉంటుందని అంచనా వేయడం జరిగిందని గంజాయి సంబంధించిన కేసుల్లో నిందితులు అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే సామాజిక రక్షణలో భాగంగా పీడీ యాక్ట్ నమోదు చేసి ఎక్కువరోజులు జైలులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం అని ఎస్పి తెలిపారు. గంజాయి సరఫరా చేసిన వినియోగించిన అది చట్టపరమైన నేరము, దీనికి సంభందించి పౌరులు, ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలుపవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ ప్రజలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అలాగే విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని గంజాయి నిర్మూలనలో ప్రజలు పౌరులు అందరూ భాగస్వామ్యం కావాలని పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

సదరు నేరస్థున్ని పట్టుబడి చేసిన దాంట్లో కోదాడ టౌన్ ఎస్ఐ ఎస్.కె సైదులు, ఎస్ ఐ లింగయ్య, హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాస్, వి.రామ రావు, కానిస్టేబుల్స్ సతీష్ నాయుడు, యెల్లారెడ్డి, యస్.కె ఫరీద్, శివ కుమార్ మరియు నాగేంద్ర బాబు, పర్యవేక్షణ చేసిన సిఐ టి.రాముని పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.

## అసెంబ్లీలో ఉద్యమకారుల హామీలపై మాట్లాడాలి



జగిత్యాల, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మంగళవారం డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే జగిత్యాలని క్యాటర్స్ లో జగిత్యాల ఉద్యమకారులు కలవడం జరిగింది. ఈ రోజు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమ కారులకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో 250 గజాల ఇంటిస్థలం, పెన్షన్ మంజూర్ చేస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. కాని నేటి వరకు ప్రారంబిచలేదు అసెంబ్లీలో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి అమలు పై స్పష్టమైన ప్రకటన ముఖ్యమంత్రి చే ప్రకటించే విధంగా కృషిచేయాలని ఉద్యమకారులు కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి మాట్లాడుతా అని మాటివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టీ యూ ఫ్ చైర్మన్ జవ్వాజి శంకర్, అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి, వైస్ చైర్మన్ రాగుల రాజు ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ ఉద్యమ కారులు ప్రభాత్ సింగ్ ఠాకూర్ చిట్ల మనోహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పడకేసిన గ్రామాల అభివృద్ధి

**గ్రామాల అభివృద్ధి మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ తీరుతో అంధకారంలోకి గ్రామాలు**

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్**



సూర్యాపేట, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ఆరు గ్యారెంటీ, గ్రామాల అభివృద్ధి లతో గద్దెనెక్కిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమళ్ళ సతీష్ ఆరోపించారు.మంగళవారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ పంచాయతీల అభివృద్ధిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని సర్పంచ్ ల పదవీకాలం అయిపోయి నేటికీ సంవత్సరం మీద మూడు నెలలు కావస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు స్థానిక సంస్థల ఊసు ఎత్తకపోవడం చాలా బాధాకరం అని గ్రామాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం పారిశుధ్య పనులు చేయకపోవడం గురించి అడిగినాదుడే లేకుండా పోయాడన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలోని గ్రామాలకు 33 జాతీయస్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడం జరిగిందని గుర్తుచేశారు. అట్లాంటి గొప్ప స్థాయికి తెలంగాణ తీసుకపోయిండు కేసీఆర్ అని ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేయడం చాలా బాధాకరం అన్నారు. గ్రామాలలో అభివృద్ధిని పట్టించుకోకపోవడం వల్ల ప్రజలందరూ రోగాల బారిన పడి చనిపోతున్నారని ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని టిఆర్ఎస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంత్. రమేష్, వీరబాబు హరి మురళి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



సూర్యాపేట, మార్చి 11 (తీన్మార్ న్యూస్): 33 జిల్లాలలో ఏ కలెక్టర్ చేయని విధంగా ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే నెంబర్ వన్ అని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ల్యాండ్, సర్వీస్ మరియు అట్రాసిటీస్ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై జిల్లా అధికారులతో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సభ్యులు చర్చించారు. రాష్ట్రంలో ఏ జిల్లా కూడా శాఖల వారిగా ఎస్సీ ఎస్టీ సంక్షేమంపై కమిషన్ చైర్మన్ కు పిపిటి ద్వారా ఎస్సీ ఎస్టీలకు అమలుపరుస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించడం రాష్ట్రంలో మరెక్కడ జరగలేదని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. జిల్లా లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ పనితీరును చైర్మన్ కొనియాడారు. సమావేశ అనంతరం ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, కే. నీలాదేవి, లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ తేజస్ ను ఘనంగా సన్మానించారు. కలెక్టర్ పనితీరుపై సభ్యులు కలేక్టర్ కు అభినందనలు తెలిపారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

సంగెం, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మంగళవారం హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు సంగెం మండలం మరియు 17వ డివిజన్ కి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను, ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం



సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# దోపిడీ కేసులో నలుగురి నిందితుల రిమాండ్

## పందుల దోపిడి కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్ ఐపీఎస్

## ఒక బొలేరో వాహనం, 90. వేలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం



వనపర్తి మార్చి 11 తీన్మార్ న్యూస్:- ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఉన్న పందుల షెడ్డుపై ఆకస్మికంగా దాడి చేసి పందుల దొంగతనానికి పాల్పడిన నిందితులను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకోని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పీ.ఎస్ తెలిపారు.పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో నీటి వసతి ఉన్నందున చెన్నయ్య అనే వ్యక్తి సెడ్డు వేసుకొని 73 పందులను పెంచుకుంటున్నాడు. అ క్రమంలో తేదీ. 16.02.2025 రోజున ఆత్మకూరు లోని చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి కింద ఉన్న పందులను నేరస్తులు బింగిదొడ్డి అంజి(A4), మాదిరే మహేష్ (A8) నందవరం బాలరాజు (A9) లు ముగ్గురు వచ్చి రెక్కి నిర్వహించారు. అక్కడ పందులు ఉన్నట్లు ఎరుకలి భీమన్న, కందేనతి సుంకన్నలకు సమాచారాన్ని చెరవేశారు. తేది. 17.02.2025 రోజున నేరస్తులు అందరు కలిసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. ఎరుకలి సిద్దప్ప (A) తన బొలెరో వాహనం తీసుకొని సింధానూర్ లో బయలుదేరి మార్గమధ్యలో ఎరుకలి అంజి (A2) ఎరుకలి నాగరాజు A3ను ఎక్కించుకొని ఎమ్మిగనూర్ కు వచ్చి అక్కడ ఎరుకలి భీమన్న, గుల్లి నాగరాజు, కందేనతి సుంకన్న, మదిరె మహేష్, హొలిగుంది అంజి లు తేది 17.02.2025 రోజున అందరు కలిసి ఆ రోజు రాత్రి అందజ 01:10 గంటల సమయంలో ఆత్మకూరు లోని పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలెరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విని పందుల వద్ద కాపలాగా ఉన్న ఇద్దరు వ్యక్తులు నిద్రలోనుండి లేచి ఎవర్రా మీరు మా పందుల వద్ద ఏం చేస్తున్నారు. అని అరుస్తూ పందుల దగ్గరకు వస్తుండగా అప్పటికే బొలెరో బండిలో ఉన్న నేరస్తులు భీమ హొలిగొంది అంజి మరియు, సుంకన్న మదిరె మహేష్ , సిరిగెరి నాగరాజు పందుల వద్దకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల పైకి బొలెరో బండిలో వాళ్ళ వెంట తెచుకున్న గాజు సీసాలతో, రాళ్ళతో ఇద్దరి పైకి విసరగా ఇద్దరు వ్యక్తులకు కుడా బలమైన గాయాలు అయినాయి. వారి వద్ద ఉన్న సెల్ ఫోన్ లను గుంజుకొని తీసుకొని పోతూ ఫోన్ లను మార్గమధ్యలో జూరాల డ్యాం లో పడేసి పందులను తీసుకొని సిద్ధప్ప అందరిని ఎమ్మిగనూర్ నందు వదిలిపెట్టి సిద్ధప్ప (A1) బెంగుళూరు వెళ్లి 90,000/-రూపాయలకు పందులను అమ్ముకున్నాడు.ఇట్టి నేరస్తులు ఇంతకుముందు వనపర్తి జిల్లా ఏదుట్ల గ్రామం గోపాల్ పేట మండలం, దొడగుంటపల్లి గ్రామం పెద్దమందడి మండలంలో, గద్వాల జిల్లాలో అలంపూర్, శాంతినగర్, ఐజా, కర్నూల్ జిల్లలో మంత్రాలయం, ఎమ్మిగనూర్, నందవరం మాధవరం, కర్ణాటకలో బళ్ళారి, రాయచూర్, మస్కి, హుబ్లి, సిందనూర్ ఏరియాలలో పందుల దొంగతనం చేసినారు.




**నేరస్తులను పట్టుకున్న విధానం:**

ఎస్పీ వనపర్తి డీఎస్పీ వనపర్తి పర్యవేక్షణలో ఆత్మకూరు సీఐ,శివకుమార్, అత్మకూరు ఎస్సై,నరేందర్, అమరచింత ఎస్సై,సురేష్, అధ్వర్యంలో వారి సిబ్బంది భీమయ్య, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, క్రాంతి, మరియు టెక్నికల్ టీం గోవిందు, మురళి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తేది. 11.03.2025 నాడు ఉదయం అందా 10:00 గంటల సమయలంలో మళ్ళీ సిద్దప్ప (A1) యొక్క బొలెరో తీసుకొని హొలిగుంది అంజి, సిరిగెరి నాగరాజు మరియు బింగిదొడ్డి అంజి అందరు కలుసుకొని దొంగతనం చేయడం కోసం అని అమరచింత వైపు వస్తుండగా మస్తీపూర్ దాటిన తరువాత చౌరస్తాలో పోలీస్ వారు వాహనాల తనిఖీ చేస్తుండగా వారిని గమనించి నేరస్తులు బొలెరో తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు వారిని కొద్దిదూరం వెంబడించి పట్టుకొని ఇక్కడకు ఆత్మకూర్ సిఐ సార్ ఆఫీస్ దగ్గరకు పట్టుకొని వచ్చినారు. తరువాత పోలీస్ వారు అట్టి నేరస్తులను అందరిని వారి స్వాదీనంలోకి తీసుకొని విచారించగా నేరంను ఒప్పుకున్నారు.

**నిందితుల వివరాలు:**

A1) సిద్దు ఏ యెరుకలి సిద్దప్ప ఏ భజంత్రి తండ్రి దొడ్డ సిద్దప్ప, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: పండ్ల వ్యాపారం మరియు పందుల మేత r/o ఇంద్రనగర్ కాలనీ, సిందనూరు గ్రామం మరియు కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా మండలం.

A-2) యెరుకలి అంజి ఏ ఆంజనేయులు తండ్రి లేట్ హన్మంతు, వయస్సు: 20 సంవత్సరాలు, కులం:ఎరుకలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, ఆధోని మండలం హొలిగొండ గ్రామం.

A-3) యెరుకలి నాగరాజు తండ్రి లేట్ దుర్గప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: మేసన్ r/o కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా, సిరిగుప్ప మండలం సిరియేరి గ్రామం.

A-4) యెరుకలి అంజి ఏ ఆంజనేయులు ఏ బింగిదొడ్డి అంజి తండ్రి యెరుకలి నర్సిములు, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: కూలీ మరియు పందుల వ్యాపారం r/o జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామం.

A5. యెరుకల్ భీమన్న ఏ భీమా ఏ భీముడు తండ్రి వీరేష్, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: సిల్వర్ గూడ్స్ వ్యాపారం, R/o యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా.

A6. గుల్లి నాగరాజు ఏ యార్కల నాగరాజు తండ్రి వై. మద్దిలేటి, వయస్సు: వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఏరుకల, Occ: ప్రైవేట్ ఉద్యోగం R/o ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా.

A7. యమ్మిగనూరు మండలం కందనతి గ్రామం కందెనాథ్ సుంకన్న ర/ఓ. (పరారీలో ఉన్నారు)

A8. మదిరె మహేష్ R/o మదిరె గ్రామం కౌతాళం మండలం, కర్నూలు జిల్లా. (పరారీలో ఉన్నారు).

A9. నందవరం బాలరాజు ఏ యెరుకుల బాల రాజు తండ్రి Y. యల్లప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: సిల్వర్ గూడ్స్ వ్యాపారం & పందుల పెంపకం R/o నందవరం గ్రామం మరియు మండలం. కర్నూలు జిల్లా.

A10. గోనెగండ్ల సతీష్ ఏ యెరుకలి సతీష్ తండ్రి . రంగముని, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: యెరుకలి, Occ: కూలీ మరియు పందుల పెంపకం R/o గోనెగండ్ల గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.

నిందితుల నుండి స్వాధీన పరచుకున్న డబ్బులు, వస్తువుల వివరములు

01-బొలెరో వాహనం

90వేల రూపాయలు

3 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనంలో ఉన్నాయి. ఈ పత్రిక మీడియా సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ, అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు,ఆత్మకూరు సీఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై,నరేందర్ , అమరచింత ఎస్సై, సురేష్ ,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆడపడుచులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



ఆత్మకూర్ మార్చ్ 11 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 55 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక విభాగ అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు యూత్ నాయకులు తులసిరాజ్ యాదవ్ మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా నాయకులు కార్యకర్తలు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): కాటారం మండలం గంగారం గ్రామములో మారుపాక అశోక్ మరియు మారుపాక నాగరాజు అన్నదమ్ములు వీరికి వారి స్వగ్రామంలో ఇంటిస్థలం ఉండగా నిందితుడు మరియు అతని అన్న మారుపాక నాగరాజు మృతుడు మరియు అతని తల్లి మారుపాక శంకరమ్మ సమానంగా పంచుకున్నారు అట్టి స్థలంలో తన వాటాకు వచ్చిన స్థలంలో మృతుడు మారుపాక నాగరాజు చిన్న ఇల్లు నిర్మించుకున్నాడు నిందితుడు మారుపాక అశోక్ త్రాగుడుకు అలవాటుపడి తన వాటాకు వచ్చిన భూమిని అమ్ముకొని ఖర్చు చేసుకున్నాడు అప్పటి నుండి అశోక్ తన అన్నను అతను కట్టుకున్న ఇంటిలో వాటా వస్తుందని అతనిని ఇబ్బందులకు గురిచేస్తూ చంపుతానని బెదిరించగా అతను గ్రామము నుండి కుటుంబంతో సహా వెళ్ళిపోయి వేరే గ్రామంలో బ్రతుకుతున్నారు. 2019 సంవత్సరం మే నెలలో 10 తారీకున ఎంపీటీసీ ఎలక్షన్ లో ఓటు వేయడానికి తన ఊరు గంగారం రాగా నిందితుడు ఇంటి స్థలం విషయంలో తన అన్నతో గొడవపడి ఖాళీ బీరు బాటిల్ పగులగొట్టి తన అన్న గొంతులో పొడవగా చనిపోయినాడు మృతుని భార్య మారుపాక సరిత కాటారం పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా అప్పటి కాటారం ఎస్ హెచ్ ఓ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహేందర్ గారు నిందితుని పై హత్య కేసు నమోదు చేసినాడు. తదుపరి అప్పటి కాటారం సీఐ శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినాడు తదుపరి సీఐ గా వచ్చిన బి హతీరామ్ ధర్యాప్తు పూర్తి చేసి సరియైన సాక్ష్యాదారాలతో కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించినారు కోర్ట్ లైజన్ ఆఫీసర ఎఎస్ఐ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్లు కే. రమేష్ మరియు కే. వినోద్ లు సాక్షులను సరిమైన సమయంలో కోర్టులో ప్రవేశపెట్టినారు. నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు గారు నిందితునికి జీవిత ఖైదు మరియు పదివేల రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చినారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి, కాటారం సీ ఐ నాగార్జున రావు కాటారం ఎస్ ఐ అభినవ్ మరియు అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్ల ఎస్ పీ శ్రీ కిరణ్ ఖరే అభినందించినారు.

# పూడికతీత మట్టి తరలింపు వేగంగా జరగాలి

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**



హనుమకొండ జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువులో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టి ని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటిపారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**పూర్వ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**





పరకాల, మార్చి 11 (తీన్మార్ న్యూస్): విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పూర్వ విద్యార్థుల సమ్మేళనం మార్చి 23న, హనుమకొండ కాలోజీ కళాక్షేత్రం జరుగుతుందని దాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలో

ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నహాక సమావేశం మాజీ ఎస్ఎఫ్ఐ పరకాల డివిజన్ బాధ్యులు సీనియర్ జర్నలిస్ట్ దామెర రాజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ఏర్పడి విద్యారంగ సమస్యల మీద అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 1970లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎందరో నాయకులను సమాజానికి అందించిందన్నారు. ఈ క్రమంలో 1970 నుండి 2016 వరకు వరంగల్ ఉమ్మడి జిల్లాలో పనిచేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులను సమీకరించి మహా సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో పనిచేస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని ఆయన వర్ధంతి రోజున నిర్వహించాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయడం కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేసినటువంటి ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశా అనంతరం ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి లు జి.గంగాధర్,డి. తిరుపతి, పరకాల డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్, అంకేశ్వరపు ఐలయ్య, వరంగల్ ఏఎంసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్, నక్క చిరంజీవి, మైస సురేందర్, కోగిల చంద్రమౌళి, తుడుం క్రాంతి, బొల్లారం సంపత్, జి, కరుణాకర్, దొగ్గెల.కుమార్, ఏ. ప్రశాంత్ వైద్య, నాగుల కుమార్, యం. రవి, ప్రభాకర్ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తుల సహకారం



ఆత్మకూర్ మార్చ్ 11 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం దేవరపల్లి గ్రామంలో 8 సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష వేల ను చందాగా గ్రామస్తులు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లోని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ లు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామంలో దొంగతనాలు జరిగిన సందర్భంలో నిందితులను పట్టుకోవడానికి ఎంత ఉపయోగపడతాయని, నేరాల నియంత్రణకు భద్రత పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్ వృద్ధ ఆశ్రమంను సందర్శించిన బెటాలియన్ సిబ్బంది



మామునూర్, మార్చి 11 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి. రామ్ ప్రకాష్ మరియు అడిషనల్ కమాండెంట్ ఎం. ఐ. సురేష్ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా, ఎఫ్ కంపెనీ అధికారులు మరియు సిబ్బంది హన్మకొండ భీమారంలోని లార్డ్ వృద్ధ ఆశ్రమం కేంద్రంను సందర్శించి వారికీ నిత్యావసర వస్తువులు, పండ్లు, బియ్యం అందిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎఫ్ కంపెనీ ఆర్ఐ పురుషోత్తం రెడ్డి, ఆర్ఎస్ఐ సోమన్న అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పరిశీలన

## 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్






జనగామ జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం, పోచన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం, అలాగే జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రో-రాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. అలాగే అదే (బచ్చన్నపేట) మండలంలోని ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్ ను సందర్శించి, పరిశీలించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీతో గడువు**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద**



హనుమకొండ జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదు-పాయాన్ని లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం హనుమకొండ లోని కుడా కార్యాలయంలో ఇరు జిల్లాల కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించుకొనేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయితితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని, కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేట్ ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్, నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): మార్చి 31 నాటికి భూ క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఎల్.ఆర్. ఎస్ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 5488 మంది ఎల్. ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 400 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ద్వారా నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఫోన్ నెంబర్లలో తేడాలు, చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 2112 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్. ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్టర్ వేణుమాధవ్, కొత్తగూడెం, పాల్వంచ టౌన్ ప్లానింగ్ ఇంజినీర్ లు, బిల్డర్లు లేఔట్ ప్లానర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలి

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



ములుగు జిల్లా, మార్చి 11 (తీన్మార్ న్యూస్): దేశానికి రోల్ మోడల్ గా కొండపర్తి గ్రామం నిలవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం, బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభించుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏవిధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మిర్చి పౌడర్ బాగా ఫేమస్ కావాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రంలో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. దేశానికి కొండపర్తి గ్రామం మోడల్ గా కావాలని పేర్కొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామాల ప్రజలు ఐకమత్యంతో ఉండాలని అప్పుడు సమైక్యతతో అభివృద్ధి సాధిస్తామని ఆమె తెలిపారు. గవర్నర్ కార్యాలయ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో పర్యటించాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు కోటి 50 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరిస్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏ డి సి మేజర్ అమన్ కుందు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, గ్రామ పెద్దలు లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టాల నుంచి కోలుకుని ఫ్లాట్‌గా..




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అమెరికాలో నెలకొన్న మాంద్యం భయాలతో నిన్న ఆ దేశ స్టాక్ మార్కెట్లు కుదేలవ్వగా.. నేడు ఆసియా స్టాక్ మార్కెట్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. దేశీయ మార్కెట్లపైనా ఆరంభం లో ఆ ప్రభావం కనిపించిన ప్పటికీ.. తర్వాత సూచీలు క్రమంగా కోలుకున్నా యి. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లలో విక్రయాలు సూచీలను పడేయగా.. ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ షేర్లు నిలబెట్టాయి. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 73,743.88 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,115.17) నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా దాదాపు నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత స్వల్ప లాభాల్లోకి వచ్చిన సూచీ 74,195.17 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 12.85 పాయింట్ల నష్టంతో 74,102.32 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 37.60 పాయింట్ల నష్టంతో 22,497.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు కోలుకుని 87.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో షేర్లు నష్టాల్లో ముగిశా యి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 69 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2916 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు కుదేలు**

ప్రముఖ ప్రైవేటురంగ బ్యాంక్ ఇండస్ ఇండ్ షేర్లు నేడు భారీగా కుంగాయి. మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 27 శాతం మేర క్షీణించాయి. బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నట్లు అంతర్గత సమీక్షలో తేలడం ఇందుక్కారణం. దీంతో బ్యాంక్ నికర విలువపై దాదాపు 2.35 శాతం ప్రతికూల ప్రభావం పడనున్నట్లు బ్యాంక్ అంచనా వేసింది. అంటే ఏకంగా రూ.1,500 కోట్ల నష్టానికి సమానం. ఈ ప్రకటన షేర్లపై ప్రతికూల ప్రభావం చూపింది. ప్రస్తుత సీఈఓ సుమంత్ కత్పలియా పదవీకాలాన్ని మూడేళ్లు కాకుండా ఒక సంవత్సరం పాటే పొడిగించేందుకు ఆర్‌బీఐ అనుమతించడంతో సోమవారం బీఎస్ఈలో 3.86 శాతం నష్టంతో రూ.900.70 వద్ద ముగిశాయి. బ్యాంక్ నుంచి తాజా ప్రకటన వెలువడడంతో మంగళవారం మరో 27 శాతం క్షీణించి రూ.655.95కి చేరింది.



## 30 వేల మంది పైలట్లు అవసరం : రామ్మోహన్ నాయుడు

భారత్‌లో పౌర విమానయాన రంగం వేగంగా విస్తరిస్తోంది. ప్రయాణికుల సంఖ్య ఏటికేడు పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా విమానాలను సైతం ఆయా సంస్థలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో పైలట్లు కూడా పెద్ద సంఖ్యలో అవసరమవుతారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాబోయే 15-20 ఏళ్లలో సుమారు 30వేల మంది పైలట్లు అవసరం పడతారని పేర్కొన్నారు. 200 శిక్షణ విమానాల కొనుగోలుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. దేశీయంగా 800కు పైగా విమానాలు సేవలందిస్తున్నాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రస్తుతం 6,7 వేల మంది పైలట్లు పనిచేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వివిధ కంపెనీలు 1700కు పైగా విమానాలకు ఆర్డర్ పెట్టాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో అవి సేవలందించబోతున్నాయన్నారు. దీంతో రాబోయే 15-20 ఏళ్లలో 30 వేల మంది పైలట్లు అవసరమని చెప్పారు.

# రూ.349 లక్షల కోట్ల సంపద ఆవిరి

## అమెరికా మార్కెట్లు గజగజ

అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల (రూ.349 లక్షల కోట్లు) మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది.

## సూచీలు ఎందుకు కుంగుతున్నాయి..?



వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమ వుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వా ములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యు ద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహా లను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయాస్ డేటా పేర్కొంది.

## డ్రైవర్‌ను తొలగించారనే కక్షతో
# పాఠశాలపై బాంబు దాడి



**పట్నా :** బస్సు డ్రైవర్‌ను తొలగించారనే కక్షతో దిల్లీ పబ్లిక్ స్కూల్‌పై రాళ్లు, బాంబు లతో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకా రం... బిహార్‌లోని హాజీపుర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, బాంబులతో దాడి చేశారు. దీనిపై పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్కూల్ వెలుపల ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని పోలీసులు తెలిపారు. ఇటీవల ఓ డ్రైవర్‌ను విధుల నుంచి తొలగించడంతో అతడే ఈ దాడికి పాల్పడి ఉంటాడని పాఠశాల యాజమాన్యం అనుమానం వ్యక్తంచేయడంతో ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి.



## నదుల వద్ద సబ్బుల విక్రయాలు బంద్..
### కర్ణాటక సర్కారు నిర్ణయం

**బెంగళూరు :** నదులు, సరస్సుల వద్ద కాలుష్యాన్ని నివారించేందుకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాటికి 500 మీటర్ల పరిధిలో సబ్బులు, షాంపుల విక్రయాలపై నిషేధం విధిస్తూ రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ కండ్రే ఆదేశాలు జారీ చేశారు. అధికారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ..'యూజ్ అండ్ త్రో సంస్కృతి' ప్రబలంగా ఉందన్నారు. "దేవాలయాల సమీపంలోని నదులను సందర్శించే భక్తులు స్నానాలు ఆచరిస్తారు. షాంపూ ప్యాకెట్లు, వాడేసిన సబ్బులు వాటివద్ద వదిలేస్తారు. ఆధ్యాత్మిక ప్రాంతాల్లోని నది, సరస్సు, ఇతర నీటి వనరులకు 500 మీటర్ల దూరంలో సబ్బులు, షాంపూ, కాలుష్యానికి కారణమయ్యే ఇతర వస్తువుల విక్రయాలు చేపట్టకుండా చూడాలి. అదేవిధంగా భక్తులు తమ దుస్తులను నీటిలో వదిలేయకుండా చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.

## నా భర్త చావుకు పని ఒత్తిడే కారణం
### జీఎస్టీ అధికారి భార్య



**నోయిడా:** ఉత్తరప్రదేశ్‌లో జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చర్చనీయాంశంగా మారింది. తన భర్త మృతిపై తాజాగా అధికారి భార్య స్పందించారు. పని ఒత్తిడి కారణంగానే ఆయన ప్రాణాలు కోల్పోయా రని.. ఈ వ్యవస్థ తన భర్తను బలి తీసుకుందని ఆరోపించారు. నోయిడాలో కుటుంబంతో కలిసి నివాసముంటున్న జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ సంజయ్ సింగ్ (59) ఘజియాబాద్‌లో పని చేస్తు న్నారు. సోమవారం ఆయన ఆత్మహ త్యకు పాల్పడ్డారు. తాను ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో 14వ అంతస్తు నుంచి కిందకి దూకేశారు. దీంతో ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఆయన ఐదేళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్నారని.. ఈ క్రమంలోనే అధికారి మానసిక కుంగుబాటుకు లోనయ్యారని పోలీసులు తెలిపారు. ఆ బాధే ఆయనను ఆత్మహత్యకు పాల్పడేలా చేసిందని పేర్కొన్నారు. తాజాగా ఆయన సతీమణి మీడియాతో మాట్లాడారు. తన భర్త మరణానికి కారణం క్యాన్సర్ కాదని తెలిపారు. "ఆయన ఏళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. కానీ, దానిని ఎప్పుడో జయించారు. మా బంధువులోని ఒక డాక్టర్ ఆయనకు చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయనకు దానిగురించి ఎలాంటి బాధ లేదు. అయితే.. నా భర్త ఎప్పుడూ పని ఒత్తిడికి గురయ్యేవారు. దీని గురించి ఆయన సహోద్యోగులకు తెలిసే ఉంటుంది. పని ఒత్తిడి కారణంగా ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ వ్యవస్థ నా భర్తను బలి తీసుకుంది" అంటూ ఆమె విలపించారు. ఇటీవల దిల్లీలోనూ విదేశీ వ్యవహారాల శాఖ(ఎంఈఏ)కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారి బలవన్మరణానికి పాల్పడ్డారు. చాణక్యపురి ప్రాంతంలోని ఎంఈఏ సొసైటీలో తాను నివాసం ఉంటున్న భవనంలోని నాల్గవ అంతస్తు నుంచి కిందకు దూకి ఆయన ప్రాణాలు తీసుకున్నారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఆయన కొంతకాలంగా కుంగుబాటుతో బాధపడుతున్నారని, చికిత్స కూడా తీసుకుంటున్నారని అధికారులు వెల్లడించారు. ఆయన మృతికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే జీఎస్టీ అధికారి ఆత్మహత్య చేసుకోవడంతో.. వర్క్- లైఫ్ బ్యాలెన్స్‌పై తీవ్ర చర్చ జరుగుతోంది.

## చైనా బయటే నా వారసుడు జన్మిస్తాడు : దలైలామా



**చైనా :** చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని టిబెట్ బౌద్ధగురువు దలైలామా పేర్కొన్నారు. ఆయన కొత్తగా రాసిన పుస్తకంలో ఈ విషయాన్ని వెల్లడించారు. దీంతో దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో ఆయనకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. తన తర్వాత దలైలామా వారసత్వం కొనసాగాలని ఆయన రాసిన వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్‌లో కోరారు. నేడు విడుదల కానున్న ఈ పుస్తకాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ సమీక్షించింది. గతంలో ఓ సందర్భంలో దలైలామా మాట్లాడుతూ తన తర్వాత ఈ పరంపర ముగిసిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ, తాజా పుస్తకంలో మాత్రం చైనా బయట పుడతారని పేర్కొన్నారు. తన పునర్జన్మ టిబెట్ బయట జరగొచ్చని.. అది భారత్‌లో కూడా కావచ్చని ఆయన పేర్కొన్నారు. "పూర్వీకుల పనిని ముందుకు తీసుకెళ్లటానికి ఉద్దేశించిందే పునర్‌జన్మ. కొత్త దలైలామా చైనా బయట స్వేచ్ఛా ప్రపంచంలో జన్మిస్తాడు. అందుకే తన బాధ్యత అయిన విశ్వకరుణకు గొంతుకగా ఉంటారు" అని పేర్కొన్నారు. 14వ దలైలామాగా మారిన టెంజియన్ గ్యాట్సో 23వ ఏటే టిబెట్ నుంచి భారత్‌కు వలసవచ్చారు. నాడు తమ ప్రాంతాన్ని ఆక్రమించిన చైనాకు వ్యతిరేకంగా ఆయన గళం విప్పారు. టిబెట్ వాదాన్ని సజీవంగా ఉంచినందుకు ఆయనకు 1989లో నోబెల్ శాంతి బహుమతి వచ్చింది. తన వారసుడిగా చైనా ప్రకటించే వ్యక్తికి ఎటువంటి గౌరవం లభించదని వెల్లడించారు.

## శాంతి ఒప్పందంలో ఉక్రెయిన్
# భూమిని వదులుకోవాల్సిందే : అమెరికా

**ఉక్రెయిన్ :** శాంతి ఒప్పందం కోసం 2014 తర్వాత రష్యా ఆక్రమించుకొన్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చిచెప్పారు. అప్పుడే సంధి జరిగి యుద్ధం ఆగుతుందన్నారు. శాంతిచర్చల కోసం ఉక్రెయిన్ అధికారులతో మాట్లాడేందుకు సౌదీ అరేబియా రాజధాని జెడ్డాకు చేరుకున్న సందర్భంగా మార్కో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. శ్వేతసౌధంలో ట్రంప్-జెలెన్‌స్కీల మధ్య వాగ్వాదం చోటుచేసుకొన్న 10 రోజుల తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు సైనిక సాయం, ఇంటెలిజెన్స్ సమాచారం నిలిపివేసింది. రూబియో విలేకర్లతో మాట్లాడుతూ "ఉక్రెయిన్ శాంతి ఒప్పందం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకొంటుందన్న అంచనాలతోనే నేను ఇక్కడికి వచ్చాను. అదే సమయంలో యుద్ధం ముగించాలంటే రష్యా కూడా కొన్ని పనులు చేయాల్సిఉంటుంది. ఇరుపక్షాలు ఓ అవగాహనకు రావాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితికి సైనిక పరిష్కారం లేదు. ఇక ఉక్రెయిన్ మొత్తాన్ని రష్యా ఆక్రమించలేదు. అదే సమయంలో 2014 నాటి స్థితికి రష్యాను ఉక్రెయిన్ చేర్చలేదు" అని పేర్కొన్నారు. అంతకుమించి ఒప్పందం వివరాలను మాత్రం ఆయన వెల్లడించేందుకు నిరాకరించారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా జెడ్డా చేరుకొన్నారు. ఆయన సౌదీ యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా యుద్ధ ఖైదీల విడుదలకు ఆయన సంసిద్ధత వ్యక్తంచేశారు.



### కర్స్క్ ప్రాంతంలో రష్యా దూకుడు..

ఉక్రెయిన్ స్వాధీనం చేసుకొన్న కర్స్క్ ప్రాంతాన్ని రష్యా దళాలు తిరిగి స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టాయి. అమెరికా నుంచి సైనిక, ఇంటెలిజెన్స్ సాయం నిలిచిపోవడంతో మాస్కో సేనలు రెట్టించిన ఉత్సాహంతో దాడులు చేస్తున్నాయి. వీటికితోడు ఉత్తరకొరియా దళాలు కూడా గత కొన్ని రోజులుగా ఇక్కడ పలు ఉక్రెయిన్ స్థావరాలను స్వాధీనం చేసుకొన్నాయి. కీవ్ నుంచి ఈ ప్రాంతానికి వస్తున్న కీలక వస్తువుల సరఫరాను తరలించేందుకు ఉపయోగించే రోడ్డును స్వాధీనం చేసుకొనేందుకు రష్యా సేనలు యత్నిస్తున్నాయి. ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న ఉక్రెయిన్ సేనలను మాస్కో దళాలు చుట్టుముట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ ప్రచారాన్ని ఉక్రెయిన్ సైన్యం తిరస్కరిస్తోంది. దలైలామా ప్రస్తుతం భారత్‌లోని ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఆయన అక్కడి నుంచే తన వారసుడిని ఎంపిక చేయనున్నారు. ఇది చైనాకు గిట్టక తన గడ్డపైనే వారసుడిని గుర్తించాలంటోంది. టిబెటన్ బౌద్ధుల దృష్టిలో దలైలామా తరవాత రెండో స్థానం పాంచెన్ లామాది. ఈ పదవికి దలైలామా ఎంపిక చేసిన బాలుడిని కాదని చైనా తనే ఒక బాలుడిని నియమించినా, టిబెటన్ల ఆమోదం పొందడంలో అతడు విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్త వారసుడి ఎంపికపై ఆసక్తి నెలకొంది.

## ఐసీసీ ఆదేశాలతో ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడి అరెస్ట్




అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) వారెంట్ మేరకు ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టోను పోలీసు అధికారులు అరెస్టు చేశారు. ఆ దేశ రాజధాని మనీలాలో అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. డ్యూటెర్టో హాంకాంగ్ నుంచి స్వదేశానికి చేరుకోగానే అరెస్ట్ చేశారు. ఆయన చేపట్టిన మాదక ద్రవ్యాలపై యుద్ధంలో వేల మంది మరణించారు. దీనిలో మానవహక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకొన్నాయన్న ఆరోపణలున్నాయి. దీనికి సంబంధించే అంతర్జాతీయ నేర న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ కేసుపై గతంలోనే డ్యూటెర్టో స్పందిస్తూ.. ఐసీసీ తనపై వారెంట్ జారీ చేస్తూ.. అరెస్టుకు సిద్ధంగా ఉండమని ప్రకటించింది. అదే సమయంలో తాను మాదక ద్రవ్యాల వ్యాపారాన్ని అణచివేయడాన్ని సమర్థించుకొన్నారు. డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని చంపేయమని తాను ఆదేశించినట్లు వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఈ అరెస్టుపై ఆ దేశ అధ్యక్ష కార్యాలయం స్పందిస్తూ ఇప్పటికే వారెంట్ కాపీని పోలీసులు డ్యూటెర్టోకు అందజేసినట్లు వెల్లడించింది. మాజీ అధ్యక్షుడు వారి కస్టడీలో ఉన్నట్లు పేర్కొంది. ఇక ఆయన తరఫున లాయర్ సాల్వడోర్ పనెలో స్పందిస్తూ.. ఈ అరెస్టు అన్యాయమని పేర్కొన్నారు. ఆయనతో పాటు న్యాయవాదిని అనుమతించలేదన్నారు. డ్యూటెర్టో 2019లో అధికారంలో ఉన్న వేళ ఐసీసీ ఫిలిప్పీన్స్‌లో మానవహక్కుల ఉల్లంఘనలు, హత్యలపై దర్యాప్తు మొదలుపెట్టింది. దీంతో ఫిలిప్పీన్స్ ఐసీసీ నుంచి వైదొలగింది. గతేడాది వరకు ఈ దర్యాప్తునకు సహకరించేందుకు ఆ దేశం నిరాకరించింది. ఇక తాను దావౌ నగర మేయర్‌గా ఉన్న సమయంలో నగరంలోని నేరాలను అణచివేయడానికి తన అధీనంలో ఓ డెత్‌స్క్వాడ్ ఉండేదని కొన్నాళ్ల క్రితం రోడ్రిగో డ్యూటెర్టో అంగీకరించారు. 2016లో ఆయన దేశాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తాను దావౌ నగరంలో చేసిందే.. దేశం మొత్తం అమలుచేస్తానని ఆయన వాగ్దానం చేశారు. ఈసందర్భంగా రోడ్రిగో మాట్లాడుతూ అనుమానితులను రెచ్చగొట్టి వారు తిరగబడేలా చేయమని తానే పోలీసు అధికారులకు చెప్పానని.. అప్పుడే వారు చేసే ఎన్‌కౌంటర్లను తగిన సాకులు లభిస్తాయని సూచించినట్లు వెల్లడించారు. తాను చేసిన పనులకు ఎలాంటి క్షమాపణలు చెప్పనని తేల్చి చెప్పారు. ఆయన చేపట్టిన 'మాదక ద్రవ్యాలపై యుద్ధం' కారణంగా దేశవ్యాప్తంగా పోలీస్ ఆపరేషన్లలో వేల మంది అనుమానాస్పద స్థితిలో మరణించారు. ప్రస్తుతం దానిని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు విచారిస్తోంది.

## అమెరికాలో పాకిస్థాన్ రాయబారి బహిష్కరణ



దేశీయంగా ఉద్యోగాల కోత, విదేశాలపై సుంకాల విధింపుతో దూకుడుగా వ్యవహరిస్తోన్న అమెరికా.. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లపై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు ఇటీవల పలు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఈనేపథ్యంలో ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్క్‌మెనిస్థాన్‌లో పాకిస్థాన్ రాయబారిగా వ్యవహరిస్తున్న ఎసాన్‌కు యూఎస్‌లోకి అనుమతి నిరాకరించి.. వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. ఎసాన్ సరైన పత్రాలతో అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌కు వెళ్తుండగా యూఎస్ ఇమిగ్రేషన్ అధికారులు ఆయనను విమానాశ్రయంలో ఆపినట్లు అంతర్జాతీయ మీడియాలు వెల్లడించాయి. అయితే ఆయన వీసాలో 'వివాదాస్పద ప్రస్తావనలు' ఉన్నట్లు యూఎస్ ఇమిగ్రేషన్ వ్యవస్థ గుర్తించడంతో ఆయనను బహిష్కరించినట్లు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని లాస్ ఏంజెలెస్‌లోని తన కాన్సులేట్‌ను ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ఎసాన్‌ను ఇస్లామాబాద్‌కు పిలిపించే అవకాశం ఉందని అన్నారు. కాగా ఈ ఘటనపై అమెరికా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది. అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేసిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా అమెరికాలోకి ప్రవేశించే విదేశీయుల నుంచి జాతీయ భద్రతా ముప్పు పొంచివుందా అన్న విషయాన్ని ముందే గుర్తించే కార్యనిర్వాహక ఆదేశం పైనా సంతకం చేశారు. దీని ప్రకారం, పాక్షికంగా లేదా పూర్తిగా ప్రయాణ నిషేధం విధించాల్సిన దేశాల జాబితాను రూపొందించి మార్చి 12లోగా సమర్పించాలని కేబినెట్ సభ్యులను ఆదేశించారు. పూర్తిగా నిషేధం కోసం సిఫార్సు చేసిన జాబితాలో అఫ్గానిస్థాన్ ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో పాకిస్థాన్‌ను కూడా చేర్చనున్నట్లు సమాచారం.

## మాస్కోపై ఉక్రెయిన్ ప్రతీకార దాడి.. 60 డ్రోన్లను నేల కూల్చిన రష్యా సేనలు



రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ఓవైపు శాంతి ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో ఆ రెండు దేశాలు ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా వైమానిక దాడులతో విరుచుకుపడగా.. తాజాగా ప్రతీకార దాడులు చోటుచేసుకున్నాయి. మాస్కో దిశగా కీవ్ డ్రోన్లను ప్రయోగించింది. అయితే వాటిని కూల్చివేశామని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ వెల్లడించారు. మాస్కో రీజియన్‌లోని రెండు జిల్లాల్లో 11 డ్రోన్లను కూల్చివేసినట్లు మేయర్ తెలిపారు. అయితే మిగిలిన డ్రోన్లను ఏఏ ప్రాంతాల్లో కూల్చివేశారో మాత్రం వెల్లడించలేదు. రష్యా రాజధాని నగరంలోని రెండు విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. క్షతగాత్రులకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడి కానప్పటికీ.. ఈ దాడుల వల్ల పలు భవనాలు స్వల్పంగా దెబ్బ తిన్నాయి. తాజా ఘటన కొన్ని నెలల వ్యవధిలో రష్యాపై ఉక్రెయిన్ చేసిన అతిపెద్ద దాడి అని తెలుస్తోంది. ఇదిలాఉంటే.. రష్యా తమపై బాలిస్టిక్ క్షిపణులు, బహుళ రాకెట్లను ప్రయోగించిందని కీవ్ మేయర్ తెలిపారు. వీటిని తమ దళాలు అడ్డుకున్నాయని పేర్కొన్నారు. కీవ్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో తమకు పేలుడు శబ్దాలు వినిపించాయని అక్కడి ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మంగళవారం కీలక భేటీలు జరగనున్నాయి. అటు అమెరికా, ఇటు ఐరోపా దేశాలు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌తో అమెరికా చర్చలకు సిద్ధంకాగా.. ఇటు అమెరికా సాయాన్ని నిలిపేసిన నేపథ్యంలో ఉక్రెయిన్‌కు అండగా నిలిచేందుకు, రష్యాను నిలువరించేందుకు ఐరోపా దేశాలు సమావేశమవుతున్నాయి.

## మస్క్‌కు మద్దతుగా కొత్త టెస్లా కారు కొంటున్నా: ట్రంప్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య ఉన్న స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ట్రంప్ ఏర్పాటుచేసిన డోజ్ శాఖ సారథిగా మస్క్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ శాఖ సలహాలతో ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా అగ్రరాజ్యంలో మస్క్‌పై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవల టెస్లాను బహిష్కరించాలంటూ అగ్రరాజ్యంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు జరిగాయి. ఈనేపథ్యంలోనే ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మస్క్‌కు మద్దతుగా కొత్త టెస్లా కారును కొంటున్నట్లు ప్రకటించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఎలాన్‌మస్క్ మన దేశాన్ని గొప్పగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం అతను అద్భుతంగా పనిచేస్తున్నారు. కానీ, రాడికల్ లెఫ్ట్ భావజాలం కలిగిన వ్యక్తులు కావాలనే, కుట్రపూరితంగానే టెస్లాను బహిష్కరించాలని ప్రయత్నిస్తున్నారు. టెస్లా ప్రపంచంలోని గొప్ప ఆటోమేకర్, ఎలాన్ "బేబీ". మస్క్ ఒక గొప్ప అమెరికన్. తనకు మద్దతుగా నేను రేపు సరికొత్త టెస్లాను కొనుగోలు చేయనున్నా. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో సహాయం చేస్తున్న అతన్ని ఎందుకు శిక్షించాలి?' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈ పోస్టుకి మస్క్ స్పందిస్తూ.. అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ వ్యయాలను కట్టడి చేయడం కోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీని ఏర్పాటుచేశారు. దీని పగ్గాలను మస్క్‌కు అప్పగించారు. వేల మంది ఉద్యోగులను తొలగించడంతో సహా ఫెడ్ తన వ్యయాల్ని తగ్గించుకొనే ప్రయత్నాలు, సుంకాలు సహా పలు కీలక నిర్ణయాలను ట్రంప్ తీసుకుంటున్నారు.

## నటి రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసు..
# సవతి తండ్రి పాత్రపై ఆరా




కన్నడ నటి రన్యారావు దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన సంగతి తెలిసిందే. ఆమె బంగారం తరలించే సమయంలో విమానాశ్రయంలో వీఐపీ ప్రొటోకాల్‌ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై విచారణ జరపాలని కర్ణాటక ప్రభుత్వం ఆదేశించింది. బంగారాన్ని అక్రమంగా తరలించే సమయంలో భద్రతా తనిఖీలను తప్పించుకునేందుకు ఆమె సవతి తండ్రి, సీనియర్ ఐపీఎస్ అధికారి కె.రామచంద్రరావు పేరును ఉపయోగించుకున్నారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాక.. ఇందులో రామచంద్రరావు పాత్ర ఏమైనా ఉందా అనే దానిపైనా దృష్టిసారించాలని కోరింది. ఇందులోభాగంగా ఈ కేసు విచారణ అధికారిగా అదనపు ప్రధాన కార్యదర్శి గౌరవ్ గుప్తాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తక్షణమే విచారణ ప్రారంభించి, వారం రోజుల్లో తుది నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

### రన్యా స్నేహితుడి అరెస్టు..

ఇదిలాఉండగా.. రన్యా బంగారం స్మగ్లింగ్ వ్యవహారంలో ఆమె స్నేహితుడు, అట్రియా హోటల్ యజమాని మనవడు తరుణ్ రాజును డీఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అతన్ని బెంగళూరులోని ప్రత్యేక ఆర్థిక నేర కోర్టులో హాజరుపరచగా.. ఐదు రోజుల కస్టడీని మంజూరు చేసింది. బంగారం అక్రమ రవాణాలో తరుణ్ పాత్ర ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందని అధికార వర్గాలు తెలిపాయి. తాజాగా దుబాయ్ నుంచి బంగారం తరలిస్తున్న సమయంలోనూ వీరు టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. విదేశాల నుంచి బంగారం తరలించేందుకు రన్యాకు తరుణ్ సహకరించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇటీవల దుబాయ్ నుంచి బెంగళూరుకు 14.2 కిలోల బంగారంతో వచ్చిన ఆమెను.. విమానాశ్రయం నుంచి నిష్క్రమించే చివరి నిమిషంలో అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తరచూ దుబాయ్‌కు వెళ్లడం.. వెళ్లిన ప్రతిసారీ ఒకే రకమైన దుస్తులు ధరించడంతో అనుమానం వచ్చి ఆమెపై నిఘా పెట్టగా ఈ స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. దీంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసు వెనక ఓ ప్రముఖ రాజకీయ నాయకుడి హస్తం ఉన్నట్లు స్థానిక మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. నటి రన్యారావు భర్త జతిన్ హుక్కేరి ఆమెతో కలిసి పలుమార్లు దుబాయ్ వెళ్లడంతో.. అతడిని కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ట్రంప్ చర్యలను చూసి
## పొంగిపోవాల్సిందేమీ లేదు : క్రెమ్లిన్




**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్‌పై ట్రంప్ కార్యవర్గం తీసుకొనే చర్యలను మరీ అంత సాను కూలంగా చూడాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ పేర్కొన్నారు. ఆయన మాస్కోలో జరిగిన హయ్యర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కార్యక్రమంలో మాట్లా డుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యానికి స్టార్ లింక్ కమ్యూనికేషన్లు నిలిపేస్తానని మస్క్ హెచ్చరించడం, సైనిక సాయం ఆపేయాలని ట్రంప్ ఆదేశించడం వంటి విషయాలను చూసి రష్యన్లు ఉప్పొంగాల్సిందేమీ లేదన్నారు. 'ఆ చర్యలను గులాబీరంగు కళ్లద్దాల్లో చూసేందుకు ఆత్రపడొద్దు' అని అన్నారు. మనం అత్యున్నతమైన దానిని ఆశిస్తున్నాం.. దారుణమైన పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని పెస్కో వ్ హితవు పలికారు. మన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు. అమెరికా నిర్ణయాలతో సంబంధం లేకుండా.. ఉక్రెయిన్ యుద్ధ రంగంలో రష్యా తన లక్ష్యాలను సాధించిందని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో ఇప్పటికే ఉన్న అమెరికా ఆయుధాలతో కొన్ని నెలలపాటు నిరంతరాయంగా పోరాడొచ్చని చెప్పారు. మంగళవారం అమెరికా మంత్రులు, అధికారుల బృందం సౌదీలో ఉక్రెయిన్ ప్రతినిధుల బృందంతో భేటీ కానున్న నేపథ్యంలో పెస్కోవ్ నుంచి ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ఉక్రెయిన్ శాంతికి సిద్ధంగా ఉందా..? రష్యాకు కొన్ని రాయితీలు ఇచ్చే విషయంలో అభిప్రాయం ఏమిటనేదీ నేటి చర్చల్లో తేలనుంది. శ్వేతసౌధంలో ట్రంప్, జెలెన్‌స్కీల మధ్య వాగ్వాదం తర్వాత జరుగుతున్న ఈ చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ చర్చల ద్వారా అమెరికా తనకు అందిస్తున్న సాయం కొనసాగుతుందన్న ఆశాభావం ఉక్రెయిన్ అధికారుల్లో ఉంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇప్పటికే సౌదీ రాజధాని జెడ్డాకు చేరుకొన్నారు. ఇక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఇప్పటికే అక్కడున్నారు.




# ఆర్సీబీపై గెలుస్తేనే ఫైనల్లోకి అడుగు!

## నెట్ రన్ రేట్ విషయంలో వెనుకబడ్డ ముంబై

**ముంబై :** డబ్ల్యూపీఎల్ 2025 నాకౌట్ మ్యాచ్‌లపై స్పష్టత వచ్చింది. తాజాగా ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఓటమిపాలవ్వడంతో గుజరాత్ జెయింట్స్ జట్టు ఎలిమినేటర్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. ఇక మంగళవారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఫైనల్లో అడుగుపెట్టేది ఎవరో తెలియనుంది. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు పది పాయింట్లతో ప్లే ఆఫ్స్ లోకి ప్రవేశించింది. ఇక గుజరాత్‌పై గెలుపుతో, పది పాయింట్లతోనే ముంబై ఉన్నా, ఆర్సీబీపై గెలుస్తేనే నేరుగా ఫైనల్లోకి అడుగుపెడుతుంది. అయితే ఢిల్లీ కంటే నెట్ రన్ రేట్ విషయంలో ముంబై వెనుకబడి ఉండటంతో సొంతగడ్డ ముంబైలో ఆర్సీబీతో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో ముంబై గెలవడం తప్పనిసరి. ఆ మ్యాచ్‌లో ఓడిపోతే మాత్రం ఢిల్లీ నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. ఐపీఎల్లో మాదిరిగా ఇందులో క్వాలిఫయర్ -1, క్వాలిఫయర్-2 మ్యాచ్‌లు ఉండవు. లీగ్ దశలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. రెండు, మూడు స్థానాలు సాధించిన జట్లు.. ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధిస్తాయి.. ఆ మ్యాచ్ లో గెలిచిన జట్టు ఫైనల్లో లీగ్ టాపర్‌తో టైటిల్ కోసం పోరాడుతుంది. ప్రస్తుతం ఢిల్లీ, ముంబై టాప్-2లో ఉండగా, మంగళవారం మ్యాచ్ ఎంఐకి కీలకంగా మారింది. ఇక డిఫెండింగ్ చాంపియన్ ఆర్సీబీ, యూపీ వారియర్జ్ చెత్త ఆటతీరుతో ఇప్పటికే టోర్నీ నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించాయి. ముంబైలో సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్‌పై ముంబై ఉత్కంఠభరిత విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 179 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 54, 9 ఫోర్లు)తో సత్తా చాటింది. ఆమెతోపాటు వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కీవర్ బ్రంట్ (38), హీలీ మథ్యూస్, అమన్ జ్యోత్ కౌర్ చెరో 27 పరుగులతో సత్తా చాటారు. బౌలర్లలో తనూజ కన్వర్, కశ్వీ గౌతం, ప్రియా మిశ్రా, కెప్టెన్ యాష్లీ గార్డెనర్‌కు తలో వికెట్ దక్కింది. అనంతరం ఛేదనలో గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌటై, 8 పరుగులతో విజయం సాధించింది. భారత ఫుల్ మలి విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 61, 8 ఫోర్లు, 4 సిక్సర్లు)తో జట్టు విజయానికి ప్రయత్నించి, విఫలమైంది. ఓపెనర్ హర్లీన్ డియోల్ (24), ఫోబ్ లిచ్ ఫీల్డ్ (22)లకు శుభారంభాలు దక్కినా సద్వినియోగం చేసుకోలేక పోయారు. బౌలర్లలో హీలీ మథ్యూస్, అమెలియా కెర్‌కు మూడు వికెట్లు దక్కాయి. షబ్నిమ్ ఇస్మాయిల్ కి రెండు, సంస్కృతి గుప్తాకు ఒక వికెట్ దక్కింది. ఒకవేళ ఈ మ్యాచ్ లో గుజరాత్ గెలిచి ఉంటే, ఢిల్లీతో ఫైనల్ పోరుకి సిద్ధమయ్యేది, కానీ ఓటమితో ఎలిమినేటర్ మ్యాచ్ కు అర్హత సాధించింది.



# నాకు రావాల్సిన గుర్తింపు రావడం లేదు

## టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్

కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కెప్టెన్‌గా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్ గెలిచినా.. తనకు రావాల్సిన గుర్తింపు రాలేదని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. అయినా తాను హార్డ్ వర్క్‌ను కొనసాగించానని తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోనే కేకేఆర్ టైటిల్ గెలిచింది. శ్రేయస్ అయ్యర్ కంటే ఆ జట్టు మెంటార్‌గా గౌతమ్ గంభీర్‌కే ఎక్కువ గుర్తింపు లభించింది.కెప్టెన్‌గా టైటిల్ అందించినా.. శ్రేయస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దాంతో అతను ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి తమ కెప్టెన్‌గా నియమించింది. తాజాగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అసాధారణ బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. 5 మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో అక్షర్ పటేల్, విరాట్ కోహ్లీలతో కలిసి కీలక భాగస్వామ్యాలను నమోదు చేశాడు. %జ%ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించడం చాలా సంతృప్తినిచ్చింది. నిజం చెప్పాలంటే.. ఇదో ఒక ప్రయాణం. నా జీవితంలోని ఈ దశలో నేను చాలా నేర్చుకున్నాను. వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం నేను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాను. దాంతో నేను ఎక్కడ తప్పు చేశాను? ఏమి చేయాలా? నా ఫిట్‌నెస్ ఎంత మెరుగుపర్చుకోవాలి? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఒక టైమ్ టేబుల్ సిద్ధం చేసుకొని నా శిక్షణను కొనసాగించాను. నేను మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాలపై ఫోకస్ పెట్టాను. దేశవాళీ క్రికెట్‌లో వరుసగా మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఫిట్‌నెస్ మెరుగుపరుచుకోవడం ఎంత ముఖ్యమో నాకు తెలుసొచ్చింది. ఈ ఏడాది ఆరంభంలోనే నా సమస్యలను గుర్తించాను. ఈ విషమ దశ నుంచి నేను బయటపడిన విధానం, ఈ పరిస్థితులను నేను హ్యాండిల్ చేసిన తీరు.. మరీ ముఖ్యంగా నన్ను నేను నమ్ముకోవడం చాలా సంతోషాన్నిచ్చింది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు.

# పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం అమలు

## మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా బుమ్రా



ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టీ20 లీగ్ 18వ ఎడిషన్ కోసం సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సిద్ధంగా ఉన్నాయి. కానీ, ముంబై ఇండియన్స్ డబుల్ దెబ్బను చవిచూసింది. ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉండగా, ఇప్పుడు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడు. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్‌కు హార్దిక్, బుమ్రా జట్టుతో ఉండరు. ఇటువంటి పరిస్థితిలో, ప్లేయింగ్-11 ఎలా ఉంటుంది, జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు అభిమానులను వేధిస్తున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ముంబై ఇండియన్స్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని బిగ్ షాక్ తగిలింది. అంటే, తొలి మ్యాచ్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆడడు. అందుకు గల కారణం హార్దిక్ పాండ్యాపై నిషేధం అమలులో ఉందన్నమాట. అందుకు గల కారణం, ఐపీఎల్ 2024తో ముడిపడి ఉంది. ముంబై జట్టు నిర్ణీత సమయం మేరకు బౌలింగ్ చేయడంలో విఫలమైంది. దీంతో పలుమార్లు ఇలా చేయడంతో థర్డ్ అంపైర్ ముంబై కెప్టెన్‌ను ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ నుంచి నిషేధించారు. దీంతో హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్ ఆడడు. ఈసారి ముంబై జట్టులో ఓపెనింగ్ కోసం రోహిత్ శర్మ పేరును ఖరారు చేయనున్నారు. రోహిత్ భాగస్వామిగా విల్ జాక్స్ పేరు వినిపిస్తోంది. ర్యాన్ రికెల్టన్ కూడా ఓ ఆప్షన్. కానీ జాక్స్ అతని కంటే మెరుగ్గా ఉన్నాడు. ఇటువంటి పరిస్థితిలో, ఈ ఇంగ్లీష్ ఆటగాడు రోహిత్‌తో కలిసి ఓపెనింగ్ చేయగలడు. మిడిల్ ఆర్డర్- తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రాబిన్ మింజ్ ముంబై ఇండియన్స్ తరపున హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడకపోవడంతో, జట్టు ఆధిక్యం సూర్యకుమార్ యాదవ్ చేతిలో ఉండవచ్చు. సూర్య జట్టు తరపున మిడిలార్డర్‌లో కూడా బ్యాటింగ్ చేస్తాడు. దీనితో పాటు, ముంబై మిడిల్ ఆర్డర్‌లో తిలక్ వర్మను, వికెట్ కీపర్‌గా రాబిన్ మింజ్‌ను చేర్చుకోవచ్చు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా తొలి మ్యాచ్‌లో ఆడడు. ఇటువంటి పరిస్థితిలో, ముంబై ఇండియన్స్ తరపున ఆల్ రౌండర్ పాత్రలో నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్‌లకు కీలక బాధ్యత ఉంటుంది. వారిద్దరూ హార్దిక్ లాగా ప్రమాదకరమైన ఆల్ రౌండర్లు కాకపోయినా, ఎక్కడో ఒక చోట హార్దిక్ లేకపోవడాన్ని భర్తీ చేసే బాధ్యత వారిద్దరికీ ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ముంబై ఇండియన్స్ బౌలింగ్‌కు పెద్ద లోటు కావచ్చు. మొదటి మ్యాచ్‌లో బౌలింగ్ యూనిట్ గురించి మాట్లాడుకుంటే, కర్ణ్ శర్మ స్పిన్ బౌలర్‌గా ఉండగలడు. కాబట్టి దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్ , లిజార్డ్ విలియమ్స్ పేర్లను ఫాస్ట్ బౌలింగ్ దాడిలో చేర్చవచ్చు. ఈ బౌలర్లు మొదటి మ్యాచ్‌లో జట్టును ముందుకు తీసుకెళ్లడానికి ఆడతారు. దీనితో పాటు, ముజీబ్ ఉర్ రెహమాన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించవచ్చు. అతను విల్ జాక్స్ స్థానంలో రాగలడు.

### మొదటి మ్యాచ్ కి ముంబై ఇండియన్స్ ప్రాబబుల్ ప్లేయింగ్-11..

రోహిత్ శర్మ, విల్ జాక్స్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రాబిన్ మింజ్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, లిజాద్ విలియమ్స్, ముజీబ్ ఉర్ రెహమాన్ (ఇంపాక్ట్ ప్లేయర్).


# ముంబైకి చేరుకున్న రోహిత్ శర్మ



**ముంబై:** దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని గెలుచుకున్న భారత జట్టు స్వదేశానికి చేరుకున్నాక గ్రాండ్ వెల్‌కమ్ ఉంటుందని క్రికెట్ ప్రేమికులు భావించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన అనంతరం భారత్‌కు చేరుకున్న రోహిత్ శర్మ సారథ్యంలోని జట్టుకు ఏ లెవెల్ లో ఘన స్వాగతం లభించిందో అందరూ చూశారు. అయితే ఈసారి అలాంటి సీన్ రిపీట్ అయ్యే అవకాశమే లేదు. వుమెన్ ప్రీమియర్ లీగ్ ఉండటంతో సెక్యూరిటీ ప్రాబ్లమ్ తలెత్తుతుందని ఆటగాళ్లకు గ్రాండ్ వెల్కమ్ లభించడం లేదు. మరోవైపు మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ మొదలు కానుంది. దాంతో ఆటగాళ్లు తమ స్వస్థలాలకు వెళ్లి, వెంటనే ఐపీఎల్ టీమ్ తో కలిసి ప్రాక్టీస్ మొదలుపెట్టాల్సి ఉండటం మరో కారణంగా కనిపిస్తోంది. భారత జట్టు 12 ఏళ్ల తరువాత ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. భారత్ చివరగా ధోనీ కెప్టెన్సీలో 2013 ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. పుష్కరం కాలం తరువాత భారత్ ఈ మెగా ట్రోఫీని కైవసం చేసుకోవడంతో ఆటగాళ్లకు ఘన స్వాగతం ఉంటుందుని క్రికెట్ లవర్స్ భావించారు. ముంబైలోని మెరైన్ డ్రైవ్, వాంఖడే స్టేడియంలో వారికి గ్రాండ్ రిసెప్షన్ లభిస్తుందని అంతా అనుకున్నారు. కానీ భారత ఆటగాళ్లు దుబాయ్ నుంచి వేర్వేరుగా బయలుదేరి స్వదేశానికి చేరుకుంటున్నారు. దుబాయ్‌లో జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టును విజేతగా నిలిపిన కెప్టెన్ రోహిత్ శర్మ స్వదేశానికి తిరిగొచ్చాడు. రోహిత్ శర్మ సోమవారం రాత్రి ముంబైకి చేరుకున్నాడు. టోర్నీ ఆసాంతం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన రోహిత్ శర్మ మెరుపు ఆరంభాలు ఇచ్చి అంతే త్వరగా ఔటయ్యేవాడు. కానీ ఫైనల్లో మాత్రం జట్టు బ్యాటింగ్ బారాన్ని తన భుజాలపై మోశాడు. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో రోహిత్ శర్మ (76) స్టంపౌట్ అయ్యాడు. కానీ తాను ఆడిన కెప్టెన్ ఇన్నింగ్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 48) కీలక ఇన్నింగ్స్ తో మరోసారి ఆకట్టుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. తద్వారా భారత జట్టు మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను సాధించింది. అయితే ఈ ట్రోఫీని మూడోసారి నెగ్గిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది. రాష్ట్రపతి ముర్ము సైతం భారత జట్టుకు విషెస్ తెలిపిన సందర్భంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. తాను వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం లేదని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. తమపై అసత్యాలు ప్రచారం చేయవద్దన్న హిట్ మ్యాన్.. దుబాయ్ తమకు హోం గ్రౌండ్ కాదని, అభిమానుల మద్దతు పెరిగి హోం గ్రౌండ్ గా మారిందన్నాడు. సమష్టి కృషితో కప్పు సాధించాం. తమకు మద్దతు తెలిపిన అందరికీ కెప్టెన్ ధన్యవాదాలు తెలిపాడు. రోహిత్ శర్మ ఇక ఐపీఎల్ మీద ఫోకస్ చేసేందుకు ముంబై చేరుకున్న రోహిత్ తన జట్టుతో చేరనున్నాడు.

# రెజ్లర్లకు భారీ ఊరట

## డబ్ల్యుఎఫ్ఐపై సస్పెన్షన్‌ను ఎత్తివేసిన కేంద్రం



రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-డబ్ల్యుఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర క్రీడాశాఖ ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. అండర్ 15, అండర్-20 జాతీయ ఛాంపియన్‌షిప్‌లను హడావిడిగా ప్రకటించినందుకు 2023 డిసెంబరు 24న డబ్ల్యుఎఫ్ఐని కేంద్రం సస్పెండ్ చేసింది. డబ్ల్యుఎఫ్ఐకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించింది. అయితే మాజీ డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు పట్టున్న గోండాలోని నందినినగర్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్ నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం కేంద్రం ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. ఆ కారణంగానే డబ్ల్యుఎఫ్ఐను సస్పెండ్ చేసింది. తాజాగా దిద్దుబాటు చర్యలు తీసుకున్నందున సస్పెన్షన్ ఎత్తివేయాలని నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది.

# రికార్డులు సృష్టిస్తున్న ఛావా
## బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు




విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.



# చిరంజీవి అలా పిలిచేసరికి ఆశ్చర్యపోయా : నాని



హీరోగానే కాకుండా నిర్మాతగానూ తన వైవిధ్యాన్ని చాటుకుంటున్నారు నాని. ఆయన నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. మార్చి 14న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇటీవల చిరంజీవితో జరిగిన ఓ సరదా సంభాషణను పంచుకున్నారు. "నాగచైతన్య పెళ్లిలో నేను కారు దిగి మండపంలోకి వెళ్తుంటే చిరంజీవి ఎదురువచ్చారు. ప్రొడ్యూసర్ గారు బాగున్నారా అని పలకరించారు. నన్ను కాదనుకొని వెనక అశ్వినీదత్ లాంటి గొప్పవాళ్లు ఎవరైనా వస్తున్నారేమోనని చూశాను. ఎవరూ లేరు. 'మిమ్మల్నే ప్రొడ్యూసర్ గారు' అని చిరంజీవి నాకు హగ్ ఇచ్చారు. ఆయన నన్ను అలా పిలవడంతో ఆశ్చర్చపోయాను" అని చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో ప్రియదర్శి మాట్లాడుతూ.. చిరంజీవి 'కోర్ట్' పోస్టర్ చూసి తనను అభినందించినట్లు చెప్పారు. "నువ్వు సూట్ వేసుకున్న పోస్టర్ చూశాను చాలా బాగున్నావు. నాని నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు కదా..హిట్ అవుతుందిలే" అని చిరంజీవి చెప్పారని ప్రియదర్శి తెలిపారు. ఆయన అంత కాన్ఫిడెంట్‌గా చెప్పడంతో తనకు సంతోషమేసిందన్నారు. ప్రియదర్శి ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. రామ్‌జగదీశ్ దర్శకుడు. స్టేట్ ఆఫ్ తమిళనాడు వర్సెస్ రాధాకృష్ణ కేసు ఈ చిత్రం కథకు స్ఫూర్తి అని ప్రియదర్శి తాజాగా వెల్లడించారు.

# రంభ రీ ఎంట్రీ..
## క్లారిటీ ఇచ్చిన నిర్మాత

1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను ఈ నటి రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. "రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను" అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపుతెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.





# 'గేమ్ ఛేంజర్'కు 25 రోజులు పనిచేశా..
## రెండు నిమిషాలు కూడా లేను : ప్రియదర్శి

శంకర్ దర్శకత్వంలో నటించాలన్న కోరికతోనే 'గేమ్ ఛేంజర్' చేశానని సినీ నటుడు ప్రియదర్శి అన్నారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ మూవీ ఇది. నాని నిర్మాత రామ్ జగదీశ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి, శివాజీ, హర్ష్ రోషన్, శ్రీదేవి, సాయికుమార్, రోహిణి, హర్ష వర్ధన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మార్చి 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'కోర్ట్' ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ప్రియదర్శి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "గేమ్ ఛేంజర్' చిత్రాన్ని 'బలగం' కంటే ముందు ఒప్పుకొన్నాను. ఆ సమయంలో హీరో స్నేహితుడి పాత్రలు చేస్తూ ఉండేవాడిని. ఆ మూవీని ఎప్పుడు ప్రకటించారో, ఎప్పుడు పూర్తయిందో, చిత్రకరణ ఎలా జరిగిందో అందరికీ తెలుసు. అందులో నేను చాలా సీన్స్ చేశా. అవన్నీ ఎడిటింగ్‌లో పోయాయి. నా పాత్ర చిన్నదని నాకు ముందే తెలుసు. నేను 25 రోజులు పనిచేశా. 2 నిమిషాలు కూడా కనిపించను. శంకర్‌గారు, రామ్‌చరణ్ అన్న, తిరుగారితో పనిచేయాలని నాకు ఎప్పటి నుంచో ఉంది. శంకర్ నాతో వ్యక్తిగతంగా సినిమా చేయకపోవచ్చు. కానీ, నాకైతే ఆయనతో పనిచేసే అవకాశం లభించింది కదా. ఆ ఆనందం చాలు" "చిరంజీవిగారితో పనిచేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. కానీ, కుదరడం లేదు. 'ఆచార్య'లో ఓ పాత్ర కోసం నన్ను అడిగారు. ఆ తర్వాత స్క్రిప్ట్‌లో నుంచి ఆ పాత్రను తీసేయడంతో వద్దన్నారు. బాబీ చేసిన 'వాల్తేరు వీరయ్య'లోనూ ఏదో పాత్ర క్యారెక్టర్ ఇవ్వమని అడిగా. కనీసం అలా కనిపించి వెళ్లిపోతానని బతిమిలాడా. 'నువ్వు చేసే పాత్ర ఇందులో లేదు దర్శి' అని బాబీ అన్నారు. మెహర్ రమేశ్ 'భోళా శంకర్'లోనూ అవకాశం ఇవ్వమని కోరా. అప్పుడూ కుదరలేదు. ఇక అనిల్ రావిపూడి సినిమా కోసం అడుగుతా" అని ప్రియదర్శి చెప్పుకొచ్చారు.



# ఒడిశాకు ప్రియాంక చోప్రా..

రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. దీంతో హ్యాష్‌ట్యాగ్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు. షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా లో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమా లోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాను లీక్స్ బెడద వెంటాడుతోంది. భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ సినిమా షూటింగ్ నుంచి ఇటీవల ఓ వీడియో నెట్టింట లీకవ్వగా అప్రమత్తమైన చిత్ర బృందం వెంటనే చర్యలకు దిగింది. నెటిజన్లు షేర్ చేసిన వీడియోలను తొలగించే పనిలో పడింది.



# ఆ సాంగ్ విషయంలో టెన్షన్..
## 'నో స్లీప్ మారథాన్' : జాన్వీ కపూర్

ఓ పాట చిత్రీకరణ విషయంలో తాను టెన్షన్ పడ్డానని జాన్వీ కపూర్ వెల్లడించారు. ఒకేసారి రెండు సినిమాల షూటింగ్ వల్ల మూడు రోజులు నిద్ర లేదని చెప్పారు. రాజ్‌కుమార్ రావ్, జాన్వీ ప్రధాన పాత్రల్లో రూపొందిన హారర్ కామెడీ మూవీ 'రూహీ'. 2021 మార్చి 11న విడుదలైంది. సినిమా విడుదలై నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జాన్వీ ఆ సినిమాలోని 'నదియో పార్' సాంగ్ షూటింగ్‌ను గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "నాలోని డ్యాన్సర్‌ని పరిచయం చేసే అవకాశం తొలిసారిగా 'రూహీ'తో వచ్చింది. నటిగా ఆ సమయానికి నేను చిన్నదానిని. 'నదియో పార్' విషయంలో అప్పుడు టెన్షన్ పడ్డా. భారీ లైట్ల వెలుగులో కళ్లు తెరిచి ఉండలేకపోయేదానిని. ఓవైపు 'గుడ్‌లక్ జెర్రీ' షూటింగ్‌లో పాల్గొంటూనే 'నదియో పార్' రిహార్సల్స్ చేసేదాన్ని. పటియాలాలో (పంజాబ్) ఓ రాత్రంతా 'గుడ్‌లక్ జెర్రీ' షూట్‌లో పాల్గొన్నా. పేకప్ తర్వాత ప్రయాణం చేసి, 'నదియో పార్' చిత్రీకరణలో పాల్గొన్నా. నిద్ర లేకపోయినా 7 గంటల్లో ఆ సాంగ్ కంప్లీట్ చేయగలిగా. మళ్లీ వెంటనే 'గుడ్‌లక్ జెర్రీ' షూటింగ్‌లో జాయిన్ అయ్యా. అలా మూడు రోజుల పాటు 'నో స్లీప్ మారథాన్' (నిద్రలేకపోవడం) అయినా కెమెరా ముందు ఉండడం ఉత్సాహమే" అని పేర్కొన్నారు. హెయిర్ మేకప్‌సహా ఆ సాంగ్ విషయంలో అన్నింటిని కత్రినాకైఫ్ స్ఫూర్తితోనే చేశామని తెలిపారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463